ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 79 బుధవారం 04 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 79 Wednesday 04 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-




## నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారు

- మహేశ్ కుమార్ గౌడ్
- కార్పొరేట్లకే బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశం ఇచ్చిందన్న మహేశ్ గౌడ్
- తెలంగాణ కోసం పోరాడిన వారిని విస్మరించిందని విమర్శ
- లొంగిపోయిన మావోలు కాంగ్రెస్ లోకి వస్తే ఆహ్వానిస్తామని వ్యాఖ్య

## ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం
- సమావేశంలో పాల్గొన్న మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు
- 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 03 :** సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సమావేశంలో మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు. ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు - మిగతా 2 లో

## తిరుమల యాత్రకు సిద్ధమైన కల్వకుంట్ల కవిత

- ఢిల్లీ కేసులో క్లీన్‌చిట్
- 5న అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన కొండపైకి
- 6న తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కుల చెల్లింపు
- తిరుమల పర్యటన తర్వాత రాజకీయ భవిష్యత్‌పై ప్రకటన చేసే అవకాశం
- రెండు నెలల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేస్తానని ఇప్పటికే ప్రకటన




**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 03 :** ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు. ఆమె పర్యటన వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే - మిగతా 2 లో

## అసలు పెట్టాల్సిన కేసు ఏంటి..? పెట్టిన కేసు ఏంటి..?




- మళ్లీ మొదలైన రెడ్డి చికెన్ మార్కెట్ అమ్మకాలు
- తూతూ మంత్రంగా కేసులు !
- చికెన్ యజమాన్యంతో అధికారులు కుమ్మక్కయ్యారా..?
- బలహీనమైన కేసులతో కేసు నిర్వీర్యమైందా..?
- అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ప్రమాదమా..?

## ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ



- భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం వెల్లడి
- గల్ఫ్ దేశాల మీద జరుగుతున్న దాడులపై ప్రధాని ఆందోళన
- చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్న విదేశాంగ శాఖ

**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 03 :** ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో సంభాషించారు. గల్ఫ్‌లో కొనసాగుతున్నసంఘర్షణ, ఈ ప్రాంతాల్లోని భారతీయుల భద్రతపై వారితో చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం - మిగతా 2 లో

## ఇరాన్ అధ్యక్ష భవనంపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్

- టెహ్రాన్‌లోని అధ్యక్ష భవనం, సెక్యూరిటీ కౌన్సిల్‌పై ఇజ్రాయెల్ దాడులు
- 100 యుద్ధ విమానాలతో 250కి పైగా బాంబులు వేసినట్లు ఐడీఎఫ్ వెల్లడి
- అమెరికా ఎంబసీలపైనా ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్
- ఇరాన్‌పై దాడులు మరికొంత కాలం కొనసాగుతాయన్న ట్రంప్



**వార్త సంధ్య, ఢిల్లీ, మార్చి 03 :** టెహ్రాన్‌లోని ఇరాన్ అధ్యక్ష భవనంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. రాజధానిలో అత్యంత పటిష్టమైన భద్రత ఉండే నాయకత్వ సముదాయంపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) విరుచుకుపడ్డాయి. ఈ భారీ వైమానిక దాడుల్లో ఇరాన్ అధ్యక్ష భవనం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనాలను లక్ష్యంగా చేసుకున్నారు. కచ్చితమైన సమాచారంతో సుమారు 100 ఫైటర్ జెట్‌లను ఉపయోగించి 250కి పైగా బాంబులను జారవిడిచినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. - మిగతా 2 లో

## వన్యప్రాణులను కాపాడేందుకు ‘హనుమాన్’



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో కీలక అడుగు
- వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు అని తెలిపిన పవన్ కల్యాణ్
- ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చర్యలు, అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థలు
- హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీశాఖకు 100 వాహనాలు
- రాష్ట్రంలో 19 అత్యవసర సహాయ బృందాలు సిద్ధం
- 7చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలు ఏర్పాటు

**వార్త సంధ్య, అమరావతి, మార్చి 03 :** మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అటవీశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శన తిలకించిన ఆయన వన్యప్రాణులను కాపాడేందుకు ‘హనుమాన్ ఫౌండేషన్ ‘ ప్రాజెక్టు ప్రారంభించారు. ఇందులో భాగంగా అటవీశాఖకు వాహనాలు, అంబులెన్సులు అందించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీశాఖ - మిగతా 2 లో

## ప్రతి గ్రామీణ కుటుంబానికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ
- సుదీర్ఘంగా చర్చలు జరిపిన నేతలు
- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్
- గ్రామీణాభివృద్ధి, టీటీడీ వివాదాలపై ప్రధానంగా చర్చ
- జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయం
- ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు తలసరి 55 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని వీరు నిర్ణయించారు
- నీటి సరఫరానే కాకుండా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, నిర్వహణపై కూడా దృష్టి సారించాలని నిర్ణయించారు
- టీటీడీ ప్రసాదాల్లో నాణ్యత, భక్తుల సౌకర్యాలపై కూడా వీరు సమీక్షించారు



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 03 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్య ఉండవల్లిలోని సీఎం నివాసంలో సుమారు రెండు గంటల పాటు కీలక భేటీ జరిగింది. ‘ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం‘ సందర్భంగా జరిగిన అటవీ శాఖ ‘హనుమాన్‘ ప్రాజెక్టు ప్రారంభోత్సవం ముగించుకుని పవన్ నేరుగా సీఎం వద్దకు వెళ్లారు. ఈ సమావేశంలో ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, టీటీడీ వివాదాలపై చర్చ జరిగింది. రాష్ట్రంలో ‘జల్ జీవన్ మిషన్‘ అమలుపై ముఖ్యమంత్రితో పవన్ చర్చించారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు తలసరి 55 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని వీరు నిర్ణయించారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్ళించిందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈ మిషన్ గడువును 2028 - మిగతా 2 లో




## జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

- జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి
- ఈ నెల 5న తన కుమారుడి వివాహానికి రావాలంటూ ఆహ్వానం
- శుభాకాంక్షలు తెలిపిన జగన్
- కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రిక అందజేత

# సంపాదకీయం

## 'కుమ్మెర' ఘటనతోనైనా
## బీసీ రక్షణచట్టం రావాలి




నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఈ నెల 18న జరిగిన ఘటన కేవలం నేరం కాదు, అది భారతీయ సామాజిక ఆత్మకు తగిలిన లోతైన గాయం. అగ్రవర్ణ అహంకారం కారణంగా రెండు నెలల పసికందు (బేబీ మౌనిక) ప్రాణాలు వదలడం అనే ఘటన ఆధునిక ప్రజాస్వామ్యంలో కాకుండా మనం ఇంకా మధ్యయుగపు అంధకా రంలోనే ఉన్నామని చాటిచెబుతోంది. ఆ ఘటనలో వంద రూపాయల కొబ్బరికాయ రుసుం వివాదం ఒక సాకు మాత్రమే; దాని వెనుక శతాబ్దాల కుల అహంకారం, కులాంతర వివాహాలపై కసి, పెత్తందారీ పోకడలు ఉన్నాయి. కుమ్మెర మల్లన్న జాతరలో బాధితురాలు కీర్తి తన భర్త గణేశ్, అత్త చంద్రకళతో కలిసి స్వామి దర్శనానికి వెళ్లినప్పుడు, నిర్వాహకులు రూ.100 రుసుం చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పుడు వారిని కీర్తి అడిగిన ప్రశ్నలు అత్యంత తార్కికమైనవి: 1) 'మేము కూడా ఇదే గ్రామస్థులం కదా, మా దగ్గర డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారు? 2) మేము కుల వృత్తులు చేసుకుని బ్రతికేవాళ్లం, మా దగ్గర డబ్బులు తీసుకోవడం ధర్మమా? 3) ఒకవేళ మేము మీకు డబ్బులు ఇచ్చినందుకు మీరు దానికి రశీదు ఇస్తారా? మరి రశీదు లేకుండా డబ్బులు ఎందుకు కట్టాలి?' ఈ ప్రశ్నలు అగ్ర కులస్థులకు అవమానంగా అనిపించాయి. వారి దృష్టిలో కీర్తి ఒక 'తక్కువ కులం' మహిళ. వెనుకబడిన వర్గానికి చెందిన ఒక స్త్రీ, ఇలా తల ఎత్తి తమను ప్రశ్నించడం వారి సామాజిక అహంకారాన్ని దెబ్బతీసింది. కీర్తి కుటుంబంపై జరిగిన దాడి, రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు (నిబంధనలు 14, 15)తో పాటు, గౌరవంగా జీవించే హక్కు (నిబంధన 21)కు ప్రత్యక్ష ఉల్లంఘనే.ఈ దాడి వెనుక లోతైన సామాజిక కారణం ఉంది. కీర్తి మాదిగ సామాజికవర్గానికి చెందిన మహిళ కాగా, ఆమె భర్త గణేశ్ చాకలి సామాజికవర్గానికి చెందినవారు. గణేశ్ సోదరులు కూడా కులాంతర వివాహాలు చేసుకున్నారు. ఇలాంటి కులాంతర వివాహాలు కులాల మధ్య అంతరాలను చెరిపేస్తాయి. కుల వ్యవస్థ నిలవాలంటే 'రక్త స్వచ్ఛత' ఉండాలని నమ్మే పెత్తందార్లకు ఇది మింగుడు పడలేదు. నేటి ఈ దాడి వెనుక అసలు కారణం అదే.గ్రామాల్లోని కుల చేతివృత్తులవారు అగ్రవర్ణాల వారికి ఉచితంగా సేవ చేయాలనే 'వెట్టి' సంస్కృతి ఇంకా పోలేదు. రాజ్యాంగంలోని 23వ నిబంధన 'బలవంతపు చాకిరీ నిరోధం' గురించి తెలుపుతోంది. గ్రామాల్లో జరుగుతున్నది కేవలం సామాజిక వివక్ష కాదు, ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘనే. శ్రమకు విలువ ఇవ్వనివారు, కొబ్బరికాయకు మాత్రం వంద రూపాయల వెల కట్టడం వారి దోపిడీ మనస్తత్వానికి నిదర్శనం. కీర్తి అడిగిన హక్కుల ప్రశ్న పెత్తందారీ అహంకారానికి తగిలిన దెబ్బ.లలిత కుమారి వర్సెస్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, తీవ్రమైన నేరం జరిగినప్పుడు వెంటనే ప్రథమ సమాచార నివేదిక నమోదు చేయాలి. కానీ సర్పంచ్ ఒత్తిడితో బాధితుల పైనే పోలీసులు ఎదురు కేసులు నమోదు చేశారు. పసిపాప మరణించినా, దానిని హత్య (సెక్షన్ 302) కింద కాకుండా బలహీనమైన సెక్షన్ల కింద నమోదు చేయడం అన్యాయం. ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన తప్పు కాదు, వ్యవస్థీకృతమైన హింస.ఈ అరాచకాలను అరికట్టడానికి బీసీ రక్షణ చట్టం అనివార్యం. ఈ చట్టం కోసం 2009 నుంచి బీసీ మహాజన సమితి, కుల నిర్మూలన వేదిక, సత్యశోధక మహాసభ పోరాడుతున్నాయి. ఈ డిమాండ్ కోసం నేను వ్యక్తిగతంగా అనేక జిల్లాల్లో పర్యటించి బాధితుల గొంతుకను వినిపించాను. ఫలితంగా గతంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఈ డిమాండ్‌ను స్వీకరించి, ఆ చట్టం కోసం విధివిధానాలు రూపొందించింది. తెలంగాణలో కూడా బీసీలపై దాడులు నిరంతరం కొనసాగుతున్నందున, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలోనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తక్షణమే రావాలి.కులం ఉన్నంత కాలం ఇలాంటి దాడులు జరుగుతూనే ఉంటాయి. నిందితులపై హత్య కేసు నమోదు చేసి, వేగవంతమైన న్యాయస్థానంలో విచారించి, వారికి ఆరు నెలల్లోగా శిక్ష పడేలా చూడాలి. బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అసెంబ్లీలో బీసీ రక్షణ చట్టాన్ని ఆమోదించాలి. పసికందు మౌనిక మరణం వృథా కాకూడదు అంటే అగ్రవర్ణ అహంకారం అంతం కావాలి. క్రమంగా కులం రద్దు కావాలి మనుషులంతా ఒక్కటవ్వాలి!

# వన్యప్రాణులను కాపాడేందుకు 'హనుమాన్'



**మొదటిపేజీ తరువాయి** – చరిత్రలో ఇదో కీలక అడుగు అని అన్నారు. పర్యావరణ, జంతు ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు.సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ: వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణుల నుంచి మనుషులను రక్షించేందుకు చర్యలు చేపడతామని, ఏనుగుల వల్ల పంటలకు నష్టం జరగకుండా చూస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య పరిష్కరించామన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్న పవన్ వాటికి అండగా ఉన్న స్వచ్ఛంద సంస్థలకు అభినందనలు తెలిపారు. 'వన్యప్రాణుల వల్ల పంటనష్టం, ప్రాణనష్టం జరగకుండా చూస్తాం. ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయం చేసేలా చర్యలు చేపడతాం. బాధితులకు పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ చూస్తుంది. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీశాఖకు 100 వాహనాలు అందించాం. రాష్ట్రంలో 19 అత్యవసర సహాయ బృందాలు సిద్ధం చేశాం. 7చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశాం. వన్యప్రాణుల దాడుల బాధితులకు రూ.4 కోట్ల పరిహారం చెల్లించాం. మార్కెట్ విలువ ఆధారంగా పంటనష్ట పరిహారం ఇస్తున్నాం. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశాం. రాష్ట్రంలో వన్యప్రాణి సంరక్షణ బాధ్యతగా చేపట్టాం. హనుమాన్ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థలనూ భాగస్వాములు చేస్తాం.ఉపముఖ్యమంత్రి సూచనలతో ప్రాజెక్ట్: పవన్ కల్యాణ్ సూచనల మేరకు హనుమాన్ ఫౌండేషన్ ప్రాజెక్టు రూపొందించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. హనుమాన్ ప్రాజెక్టు కోసం ప్రత్యేకమైన యాప్ తయారుచేశామన్నారు. జంతు సంరక్షణ, పునరావాసం కోసం ప్రత్యేక వాహనాలు అందిస్తున్నామన్నారు. ఏనుగుల వల్ల పంటనష్టం జరిగితే ఇచ్చే పరిహారం భారీగా పెంచినట్లు అటవీశాఖ తెలిపింది. పంటనష్టం జరిగిన 24 గంటల్లో పరిహారం అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించింది. పవన్ సూచన మేరకు గజ ప్రజ, సర్ప మిత్ర కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏఐ సాయంతో వన్యప్రాణులను అడవుల్లోకి పంపించే చర్యలు తీసుకున్నామన్నారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య పరస్పర సంఘర్షణ నివారణకే ప్రాజెక్టు రూపొందించినట్లు వివరించారు.

## ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ



**మొదటిపేజీ తరువాయి** – వెల్లడించింది.కువైట్ యువరాజు సబా అల్ ఖలీద్ అల్ సబాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై జరుగుతున్న దాడుల మీద ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్‌తోనూ ప్రధాని మోదీ మాట్లాడారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది.చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ పిలుపునిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పునరుద్ఘాటించింది. ఇరుపక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను నివారించాలని కోరింది. పౌరుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.

## ఇరాన్ తాజాగా చర్చలకు ప్రయత్నించింది



**మొదటిపేజీ తరువాయి** – యుద్ధం మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తాజాగా తమతో చర్చలు జరిపేందుకు సిద్ధమైందని, కానీ అందుకు సమయం మించిపోయిందని ట్రంప్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయంపై స్పందించారు. "ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ (వాయు రక్షణ వ్యవస్థ), ఎయిర్ ఫోర్స్ (వాయుసేన), నేవీ (నావికాదళం) తుడిచిపెట్టుకుపోయాయి. ఇరాన్ నాయకత్వాన్ని తుదముట్టించాం. ఇప్పుడు వారు మాతో మాట్లాడాలని కోరుకుంటున్నారు. తాజాగా ఇరాన్ చర్చలు జరిపేందుకు ప్రయత్నించింది. దానికి నేను 'టూ లేట్' (ఇప్పటికే చాలా ఆలస్యమైంది) అని సమాధానమిచ్చాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.వాషింగ్టన్ పోస్ట్‌లో 'ట్రంప్ డాక్ట్రిన్' పేరుతో వచ్చిన ఒక విశ్లేషణాత్మక కథనానికి స్పందనగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకోగా, అమెరికా సైనిక చర్యలు కొనసాగుతున్నాయి. ఇరాన్ సైనిక శక్తి, నాయకత్వం తీవ్రంగా నష్టపోయాయని, యుద్ధం మరికొన్ని వారాల పాటు కొనసాగే అవకాశం ఉందని ట్రంప్ అంచనా వేశారు. అమెరికా సైనిక శక్తి తిరుగులేదని ఆయన పునరుద్ఘాటించారు.

# తిరుమల యాత్రకు సిద్ధమైన కల్వకుంట్ల కవిత

**మొదటిపేజీ తరువాయి** – బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు.ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు.అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.



## ప్రతి గ్రామీణ కుటుంబానికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలి

**మొదటిపేజీ తరువాయి** – వరకు పొడిగించిన నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు. కేవలం నీటి సరఫరానే కాకుండా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, నిర్వహణపై కూడా దృష్టి సారించాలని నిర్ణయించారు.టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు, వైరల్ అవుతున్న వీడియోల అంశం కూడా ఈ భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. టీటీడీ పవిత్రతను కాపాడటంతో పాటు, వస్తున్న ఆరోపణల వెనుక ఉన్న రాజకీయ కోణాలను వీరు విశ్లేషించినట్లు తెలుస్తోంది. అలాగే టీటీడీ ప్రసాదాల్లో నాణ్యత, భక్తుల సౌకర్యాలపై కూడా సమీక్షించారు.త్వరలో భర్తీ చేయాల్సిన నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై కూడా ఇరువురు నేతలు ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది.

## ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




**మొదటిపేజీ తరువాయి** – చేపట్టాలని ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యంపై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలని, మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లుల చెల్లించాలని పేర్కొన్నారు.ఁ

## నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారు




**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సమర్థులైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారని, ఒకటి లేదా రెండు స్థానాల కేటాయింపుపై రేపు స్పష్టత వస్తుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ కేవలం కార్పొరేట్ శక్తులకే పెద్దల సభలో అవకాశం ఇచ్చిందని, తెలంగాణ కోసం పోరాడిన వారిని విస్మరించిందని ఆయన విమర్శించారు. అలాగే, మార్చి నెలలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని వెల్లడించారు.మావోయిస్టుల అంశంపై స్పందిస్తూ... దశాబ్దాలుగా సిద్ధాంతం కోసం పనిచేస్తున్న వారి పట్ల తమకు గౌరవం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో చర్చలకు సిద్ధపడి, మావోయిస్టులతో చర్చలకు నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆపరేషన్ కగార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని పేర్కొంటూ, లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే సాదరంగా ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు.

## జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఇరాన్ అధ్యక్ష భవనంపై బాంబుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్




**మొదటిపేజీ తరువాయి** – ఇరాన్ రాజకీయ, సైనిక నిర్ణయాలు తీసుకునే కీలక కేంద్రంగా ఈ సముదాయం ఉంది. ఇరాన్ అణు కార్యక్రమాలు, ఇజ్రాయెల్‌పై వ్యూహాలను ఇక్కడే రచిస్తారని, అందుకే ఇరాన్ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులు చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. ఇక్కడి నుంచే ఇరాన్ సైనిక, భద్రతా వ్యవహారాలన్నీ నడుస్తాయని, ఇది ఉగ్రవాద పాలనకు ప్రధాన కార్యాలయంగా మారిందని ఐడీఎఫ్ పేర్కొంది.ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ప్రారంభించిన ఈ దాడుల్లో ఇప్పటికే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా దాడులు ముమ్మరం చేసింది. తాజాగా సౌదీ అరేబియా, కువైట్‌లోని అమెరికా ఎంబసీలపై ఇరాన్ డ్రోన్ దాడులు చేయడంతో అక్కడ పాక్షికంగా ఆస్తి నష్టం వాటిల్లింది. అటు ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రం కూడా దెబ్బతిన్నట్లు ఐఏఈఏ నిర్ధారించింది.మరోవైపు ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌పై దీర్ఘకాలిక ఆపరేషన్‌కు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. దీంతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి.

# దేశంలో ఇప్పుడు ఎంతమంది ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నారో తెలుసా..?

**డిసెంబర్ త్రైమాసికంలో 102 కోట్లు దాటిన ఇంటర్నెట్ వినియోగదారులు**

**130 కోట్లకు చేరిన మొత్తం టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు**

**ఒక్కో వినియోగదారుడిపై సగటు ఆదాయం రూ 194కు పెరుగుదల**



భారత టెలికాం రంగం వృద్ధి పథంలో దూసుకెళుతోంది. దేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 102 కోట్ల (1.02 బిలియన్) మార్కును దాటింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) మంగళవారం విడుదల చేసిన 'ఇండియన్ టెలికాం సర్వీసెస్ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్' నివేదికలో ఈ విషయం వెల్లడైంది. 2025 డిసెంబర్ 31తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన గణాంకాలను ట్రాయ్ ప్రకటించింది.నివేదిక ప్రకారం, సెప్టెంబర్ 2025 నాటికి 101.78 కోట్లుగా ఉన్న ఇంటర్నెట్ వినియోగదారులు.. డిసెంబర్ నాటికి 102.86 కోట్లకు చేరారు. ఇది 1.06 శాతం వృద్ధిని సూచిస్తోంది. వీరిలో 98 కోట్లకు పైగా వైర్‌లెస్ వినియోగదారులే ఉండటం గమనార్హం. ముఖ్యంగా బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 100 కోట్లు (1 బిలియన్) దాటడం దేశంలో హై-స్పీడ్ డేటా సేవలకు ఉన్న డిమాండ్‌ను తెలియ జేస్తోంది.మొత్తం టెలిఫోన్ వినియోగదారుల సంఖ్యలోనూ భారీ వృద్ధి నమోదైంది. సెప్టెంబర్‌లో 122.89 కోట్లుగా ఉన్న ఈ సంఖ్య.. డిసెంబర్ నాటికి ఏకంగా 130.61 కోట్లకు పెరిగింది. త్రైమాసిక పరంగా చూస్తే ఇది 6.28 శాతం వృద్ధి. టెలికాం కంపెనీల ఆదాయాల్లోనూ సానుకూల ఫలితాలు కనిపించాయి. డిసెంబర్ త్రైమాసికంలో టెలికాం రంగం స్థూల ఆదాయం రూ.1,02,475 కోట్లుగా నమోదైంది. కంపెనీలకు ఒక్కో వినియోగదారుడి నుంచి వచ్చే సగటు ఆదాయం రూ.190.99 నుంచి రూ.194.57కు పెరిగింది. ఇక బ్రాడ్‌కాస్టింగ్ రంగానికి సంబంధించి, దేశంలో ప్రస్తుతం 920 ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానెళ్లు ఉన్నాయని, అందులో 335 పే ఛానెళ్లు అని ట్రాయ్ తన నివేదికలో పేర్కొంది.

## పెద్ద చీకోడ్‌లో ఘనంగా హోలీ సంబరాలు




**దుబ్బాక, మార్చి 3 (వార్త సంధ్య):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామంలో హోలీ పండుగను గ్రామ ప్రజలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. రంగుల హరివిల్లులతో గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంది. యువత, పెద్దలు, మహిళలు పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చీకోడ్ గ్రామ సర్పంచ్ కొమిరే నరేష్ పాల్గొని గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో ఐక్యత, సౌహార్దం మరింత పెరగాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై హోలీ పండుగను విజయవంతంగా నిర్వహించారు.

## బిఆర్ఎస్ నేత సిహెచ్ ఆనంద్ కుమార్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ ప్రతినిధి (వార్త సంధ్య) :** నాంపల్లి నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ఆనంద్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా, మంగళవారం నాడుమాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నేతలు ఆనంద్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

ఆర్జేడి సోమిరెడ్డి ని కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటం

బహుకరించి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చ్ 3:** రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలు కాకపోవడంతో పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు అయ్యేటట్లు చూడాలని కోరుతూ ఆర్జెడి (ప్రాంతీయ విద్యా సంచాలకులు) సోమిరెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేటు ఇతర విద్యాసంస్థలు చట్టాన్ని తుంగలో తొక్కి 25 శాతం విద్యను ఉచితంగా అందించాలనే నిబంధనను తుంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. లక్షల రూపాయలు దోచుకోవడానికి అలవాటు పడ్డ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారమయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఈ యొక్క రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ పకడ్బందీగా అమలు అయ్యేటట్లు చర్యలు చేపట్టి పేద విద్యార్థులకు న్యాయం చేకూరుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గోదా రవీందర్ పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన భద్రాద్రి జిల్లా క్రికెట్ టోర్నమెంట్

కోనేరు పూర్ణచంద్రరావు చేతుల మీదుగా ప్రారంభించిన టోర్నమెంట్




**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 03 ( వార్త సంధ్య ) :** జిల్లాలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోనేరు పూర్ణచంద్రరావు టాస్ వేసి, తొలి బంతిని ఆడుతూ టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు ఐక్యత భావనను పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. ప్రతి జట్టు విజయం కోసం పోరాడినా, క్రీడాస్ఫూర్తిని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అనేక జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొం టుండగా, స్థానిక క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటగాళ్లకు చప్పట్లతో ప్రోత్సాహం అందించారు. మైదానం మొత్తం ఉత్సాహంతో కళకళలాడింది. టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయ బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా ప్రముఖులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

యాజమాన్యం పై మండిపడ్డ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య




**కొత్తగూడెం సింగరేణి, మార్చి 03 (వార్తా సంధ్య) :** సింగరేణి కార్మి కుల సమ స్యలు పరిష్క రిం చాలని ఏఐటీ యూసీ జిల్లా అదనపు ప్రధాన కార్య దర్శి మిరియాల రంగయ్య కోరారు. కొత్తగూడెం శేషగిరిభవన్ లో మిరియాల రంగయ్య మాట్లాడుతూ. సింగరేణి సంస్థకు నూతన సి అండ్ ఎండీగా జ్యోతిబుద్ధ ప్రకాష్ రావడం చాలా సంతోషమే కానీ యాజమాన్యం కార్మిక సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సి అండ్ ఎండీ స్థాయి మరియు డైరెక్టర్ స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు,అదేవిధంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి డైరెక్టర్ లెవెల్,మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి సి అండ్ ఎండీ స్థాయి లెవెల్ లో గుర్తింపు సంఘంతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటినికూడా యాజమాన్యం వాయిదాలు వేస్తూ వస్తుందని యాజమాన్యం పై మండిపడ్డారు, కమిటీల పేరుతో కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. మెడికల్ బోర్డు నిర్వహణ లేకపోవడంతో అనారోగ్యంతో ఉన్న కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తీవ్రంగా యాజమాన్యంపై మండిపడ్డారు. సొంత ఇల్లు పథకం, మారుపేర్ల సమస్యలు పరిష్కరించాలని, ఆదాయ పన్నును కోల్ ఇండియా తరహాలో యాజమాన్యమే భరించాలని కోరారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా సహాయ కార్యదర్శి గట్టయ్య, ఎఐటియుసి నాయకులు చందయ్య,తాతిదారులు పాల్గొన్నారు.

# 18,139 మెగావాట్ల రికార్డు స్థాయి గరిష్ట డిమాండ్‌ను విజయవంతంగా నెరవేర్చిన రాష్ట్రం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్

భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నాం

తెలంగాణ విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం

భట్టి విక్రమార్క అభినందనలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చ్ 3 :** తెలంగాణ రాష్ట్రం మరోసారి తన అప్రతిహత ప్రగతిని చాటుకుంది , రాష్ట్ర విద్యుత్ సంస్థలు మంగళవారం ఉదయం 11:01 గంటలకు నమోదైన 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాయి, ఇది రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు .

రాష్ట్ర విద్యుత్ సంస్థ చరిత్రలోనే గరిష్ట డిమాండ్ ను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసి నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్తు రంగంలోని ఉన్నతాధికారులు, యావత్ సిబ్బందికి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం(3/3/26)న ఓ ప్రకటన విడుదల చేశారు.

"ఈ మైలురాయి తెలంగాణ ఆర్థిక వృద్ధి, కార్యనిర్వహణ సామర్థ్యం, మరియు అద్భుత సమన్వయానికి నిదర్శనం అని ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్న రాష్ట్రం అయినప్పటికీ, పెద్ద రాష్ట్రాల గరిష్ట లోడ్లను సమానంగా లేదా అధిగమించే స్థాయికి చేరుకున్నాం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రగతి పారిశ్రామిక, వ్యవసాయ, పట్టణాభివృద్ధిలో మన వేగాన్ని స్పష్టం చేస్తోంది అన్నారు.

### జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిభ

18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్రం, సుమారు 19,900 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను నమోదు చేసిన మధ్యప్రదేశ్ అలాగే 19,60020,600 మెగావాట్ల మధ్య గరిష్ట డిమాండ్ నమోదైన ఝయిర్ష్ముఅ వంటి పెద్ద రాష్ట్రాలకు సమానంగా నిలిచింది అన్నారు.

భూభాగం, జనాభా పరంగా చిన్నదైనా తెలంగాణ తన సామర్థ్యాన్ని చాటింది అన్నారు. అదేవిధంగా పంజాబ్, హర్యానా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే ఎక్కువ గరిష్ట డిమాండ్‌ను తెలంగాణ నమోదు చేసిందనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్నదైనా, అధిక విద్యుత్ వినియోగ సాంద్రత కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. ఐటీ, ఔషధ తయారీ, తయారీ రంగం, సాగునీటి విస్తరణ వంటి రంగాల్లో వేగవంతమైన వృద్ధి దీనికి ప్రధాన కారణం అని డిప్యూటీ సీఎం వివరించారు.

### వేగవంతమైన డిమాండ్ పెరుగుదల

తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది అన్నారు.

2023–24:

గరిష్ట డిమాండ్15,623 మెగావాట్లు (08.03.2024)

202425 గరిష్ట డిమాండ్: 17,162 మెగావాట్లు(20.03.2025)

**202526 (మునుపటి గరిష్టం): 17,162 మెగావాట్లు**

2026 (ప్రస్తుతం): 18,139 మెగావాట్లు(03.03.2026) కొత్త గరిష్ట దశలోకి ప్రవేశించామని వివరించారు.

### భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా తెలంగాణ

"తెలంగాణ కేవలం సమకాలీన అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, రాబోయే వేసవి గరిష్ట డిమాండ్‌లకు ముందస్తు ప్రణాళికలతో పూర్తిగా సిద్ధంగా ఉంది. బలమైన గ్రిడ్ వ్యవస్థ, ముందుచూపు ప్రణాళిక, సమన్వయంతో ఉన్న వ్యవస్థ మన బలం." అన్నారు.

### నాణ్యమైన విద్యుత్ సరఫరాపై అచంచల నిబద్ధత

"తెలంగాణ విద్యుత్ రంగం అభివృద్ధిని ముందుకు నడిపేలా రూపుదిద్దుకుంది. కంట్రోల్ రూమ్ ల నుంచి నుంచి ఫీల్డ్ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరి కృషి వల్లే ఈ విజయాన్ని సాధించాం. తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది," అని డిప్యూటీ సీఎం అన్నారు.

## భారత కమ్యూనిస్ట్ పార్టీ మొదటి మహాసభకు నూరు వసంతాలు

మార్చి 5న ఖమ్మంలో జాతీయ సదస్సు జయప్రదం చేయాలని పిలుపు




**కొత్తగూడెం కార్పొరేషన్, మార్చి 3 ( వార్త సంధ్య ) :** భారత కమ్యూనిస్ట్ ఉద్యమం మొదటి మహాసభకు నూరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మార్చి 5న ఖమ్మం పట్టణంలోని సీపీ రెడ్డి హాల్ (జూబ్లీ క్లబ్) లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం సంయుక్త జిల్లా కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్ తెలిపారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మంగళవారం నాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆల్ ఇండియా కిసాన్ మజ్దూర్ సభ (ఎఐకెఎంఎస్) జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రామ్మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కందగట్ల సురేందర్ మాట్లాడుతూ, అక్టోబర్ రెవల్యూషన్ నాయకత్వంలో వ్లాదిమిర్ లెనిన్, జోసెఫ్ స్టాలిన్ లు 1917 అక్టోబర్ 17న జారిస్ట్ రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేశారని గుర్తు చేశారు. అది ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి కార్మిక విప్లవమని, దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కార్మికరైతు ఉద్యమాలపై పడిందన్నారు. విదేశాల్లోని భారతీయుల్లో కూడా కమ్యూనిస్ట్ ఆలోచనలకు అది ప్రేరణనిచ్చిందన్నారు. తెలంగాణ, తేభాగా, కయ్యూరు, పెప్పు, బక్సర్ తదితర ప్రాంతాల్లో సాగిన భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాటాల్లో వేలాది మంది అమరులైన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ముఖ్యంగా 194451 మధ్య సాగిన తెలంగాణ రిబిలియన్ ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. కమ్యూనిస్ట్ ఉద్యమం 100 ఏళ్ల ప్రయాణంలో జరిగిన తప్పిదాల నుండి గుణపాఠాలు నేర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న భారత ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణచివేస్తోందని విమర్శించారు. ఎక్కడ అణచివేత ఉంటే అక్కడ ప్రతిఘటన అనివార్యమని, ప్రజలు పోరాట మార్గంలో ముందుకు రావాలని పార్టీ పిలుపునిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 5న ఖమ్మం పట్టణంలోని జూబ్లీ క్లబ్‌లో జరిగే వందేళ్ల కమ్యూనిస్ట్ ఉద్యమ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏ.సాంబ, మలుగూరి సుగుణ, గణేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలలో దూసుకుపోతున్న పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 03(వార్త సంఖ్య) :** ఇంతకు ముందు నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే నానుడి ఉంది, కానీ రోజులు మారాయి ఇప్పుడు మేము వస్తాము సర్కార్ దవాఖానకు అని పెద్దపల్లి జిల్లా ప్రజలు వస్తున్నారు, ఇంత గొప్ప స్పందన కి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మరియు పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు సహాయ సహకారాలతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ నిరంతర పర్యవేక్షణ వల్ల ఈ అభివృద్ధి జరిగింది. వివరాల్లోకి వెళితే మన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రోజు రోజుకి వైద్య సేవలలో దూసుకుపోతుంది, గడిచిన ఫిబ్రవరి నెలకు గాను మన ఆసుపత్రి లో నమోదు అయిన సేవల వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం 22447 మంది ఔట్ పేషెంట్లు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు, ఇందులో 9758 మంది జనరల్ మెడిసిన్ విభాగంలో, 660 మంది జనరల్ సర్జరీ విభాగంలో, 4263 మంది చిన్న పిల్లల విభాగంలో, 3364 మంది గైనిక్ విభాగంలో, 410 మంది ఆర్థో విభాగంలో, 1509 మంది కంటి విభాగంలో, 675 మంది ఈఎన్టి విభాగంలో,1039 మంది చర్మ విభాగంలో మరియు 574 మంది దంత విభాగంలో వైద్య సేవలు పొందారు. అదే విధంగా 1872 మంది ఇన్ పేషెంట్లు గా వైద్య సేవలు పొందారు, ఇందులో 849 మంది జనరల్ మెడిసిన్ విభాగంలో,50 మంది జనరల్ సర్జరీ విభాగంలో, 433 మంది చిన్న పిల్లల విభాగంలో, 273 గైనిక్ విభాగంలో, 90 మంది ఆర్థో విభాగంలో మరియు 174 మంది కంటి విభాగంలో ఇన్ పేషెంట్ వైద్య సేవలు పొందారు. వీటితో పాటు 54 ఆర్థో శస్త్ర చికిత్సలు,





81 జనరల్ సర్జరీ శస్త్ర చికిత్సలు,164 కంటి శస్త్ర చికిత్సలు, 25 చెవి ముక్కుగొంతు శస్త్ర చికిత్సలు మరియు 409 డెంటల్ శస్త్ర చికిత్సలు చేశాము. గడిచిన నెలలో మొత్తం 184 డెలివరీలు చేశాము, అదేవిధంగా 27859 ల్యాబ్ టెస్టులు, 2062 అల్ట్రా సౌండ్ స్కానింగ్, 133 టిఫ్ఫా స్కానింగ్, 722 ఈసిజి, 2552 డిఎకో, 1880 ఎక్స్ రే, 724 ఫిజియో థెరపీ మరియు నవజాత శిశువులకు ఇప్పటి వరకు దాదాపుగా 700 మంది శిశువుల కి ట్రీట్మెంట్ చెయ్యడం జరిగింది.308 ఆరోగ్య శ్రీ సేవలు అందించడం జరిగింది. వీటితో పాటు ప్రత్యేకంగా

8 లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు

1 యూరాలజీ శస్త్ర చికిత్స మరియు 9రూట్ కెనాల్ శస్త్ర చికిత్సలు చేయడం జరిగింది.కావున పెద్దపల్లి జిల్లా ప్రజలు పెద్దపల్లి ఆసుపత్రిలో అందుతున్న అన్ని రకాల వైద్య సేవలు ఉపయోగించుకోవాలి అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు అదే విధంగా పై సేవలలో రోగులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చు అని తెలిపారు.హాస్పిటల్ లో ఎక్కడైనా ,ఏదైనా సేవలలో ఇబ్బంది కలిగినా,లేదంటే పేషెంట్ సర్వీస్ గురించి ఏమైనా సలహాలు ,సూచనలు ఉంటె ,ఇవ్వగలరని సూపరింటెండెంట్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

## ప్రభుత్వ ఆలోచనలు ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయండి

ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్లతో

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చ్ 3 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ తదితర జిల్లా కలెక్టర్లు మంగళవారం నాడు సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ఈ సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడికి చేర్చవలసిన బాధ్యత కలెక్టర్లదేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలతో పాటు ప్రజల అవసరాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు దిశ నిర్దేశం చేశారు. ఐఏఎస్ అధికారుల కెరీర్లో జిల్లా కలెక్టర్లుగా పని చేయటమే అత్యంత కీలకమైన అవకాశమని అన్నారు.ప్రజలతో మమేకం కావాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలన్నారు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలుండే బాధ్యతలతో పాటు క్షేత్ర స్థాయిలో అన్ని అంశాలపై అవగాహన వస్తుందని, జిల్లాల్లో పని చేసిన అనుభవమే భవిష్యత్తులో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజాపాలనలో ప్రజాకేంద్రంగా పాలన సాగాలని , ప్రజలకు మేలు చేసే పనులనే జిల్లా పాలకులుగా చేపట్టాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఒక టీమ్ లాగా అధికార యంత్రాంగం పని చేయాలన్నారు.

# 60వ డివిజన్ లో ఘనంగా హోలిక దహన్

## పాల్గొన్న నూతన కార్పొరేటర్ భీమా శ్రీవల్లి



**కొత్తగూడెం కార్పొరేషన్ మార్చి 03 (వార్త సంధ్య) :** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లో హోలీ పండగ సందర్భంగా హోలిక దహన్ కార్యక్రమం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నూతన 60 వ డివిజన్ కార్పొరేటర్ భీమ శ్రీవల్లి. ఆమె మాట్లాడుతూ హోలిక దహన్ అనేది హోలీ పండుగ ముందు రోజు రాత్రి జరుపుకునే వేడుక. ఇది చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది అని హిరణ్యకశ్యపుని కుమారుడైన ప్రహ్లాదుని రక్షించి హోలిక అంటే రాక్షసి మరణించిన ఘట్టాన్ని స్మరిస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా భోగి మంటలు వెలిగించి అగ్ని చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఇది సాధారణంగా మార్చి నెలలో ఫాల్గుణ మాసంలో ఫాల్గుణ పూర్ణిమ సాయంత్రం రోజున ప్రతికూల శక్తులను నిర్మూలించడానికి, సంతోషాన్ని ఆహ్వానించడానికి ఈ వేడుక జరుపుకుంటారు అని అమే తెలిపారు. తెల్లవారిన తర్వాత ప్రజలందరూ సంతోషంగా జాగ్రత్తగా హోలీ పండుగను జరుపుకోవాలని నమసూచించారు ప్రతి ఒక్కరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# అర్చకులపై దాడులను ఖండిస్తున్నాం

## దేవాదాయ ఆస్తులను రక్షించడంలో వైఎస్ఆర్సిపి ముందుంటుంది

## నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు



**కృష్ణాజిల్లా బ్యూరో మార్చి 03 వార్త సంధ్య :** జిల్లా పరిధిలోని,జగ్గయ్యపేట పట్టణం నియోజకవర్గ ఇన్-ఛార్జ్ స్వగృహం నందు గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావుకి జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్ పాత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం అర్చకులపై జరిగిన దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తూ దేవాలయ ఆస్తులను రక్షించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ అర్చకుల పై చేసిన దౌర్జన్యాన్ని సంఘ నాయకులను అడిగి తెలుసుకున్నారు, సంబంధిత అధికారులతో మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని, అదేవిధంగా దేవాలయ సంబంధిత ఆస్తులను కాపాడటంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది అని స్పష్టం చేశారు.బ్రాహ్మణ సంఘానికి గాని, అర్చకులు గాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మద్దతు తప్పకుండా ఇస్తామని తెలియజేశారు. పాల్గొన్నవారు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మండల రైతు విభాగ అధ్యక్షులు గుడిపాటి శేషగిరిరావు, పట్టణ అర్చకులు తదితరులు.

# పదవతరగతి పరీక్షలు సందర్భంగా చింతల విద్యార్ధులకు పరీక్షా కిట్‌ల పంపిణీ




**తిరువూరు మార్చి 03 (వార్తసంధ్య ) :** జి-జి-టి (గివింగ్ గ్రేట్ ట్రస్ట్ )2026 మార్చి నెలలో నిర్వహించే పదవతరగతి ఫైనల్ పరీక్షలు సందర్భంగా చింతలనర్వ ప్రాంతానికి చెందిన విద్యార్థులకు పరీక్షా కిట్‌లను పంపిణీ చేశారు.చివరి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందిస్తూ, వారికి ప్రోత్సాహాన్ని కల్పించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకులు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మురళి, గోపి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, పరీక్షల పట్ల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది.

# జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ అవగాహన సదస్సు

## సభ్యత్వ నమోదు స్థానిక ఎన్నికలకు కీలకం కొట్టె బద్రి

## జనసేన క్యాడర్ లో నూతనోత్సహం



**కృష్ణాజిల్లా బ్యూరో మార్చి 03 వార్త సంధ్య :** జిల్లా పరిధిలోని,నియోజకవర్గం నందిగామ పట్టణ పాతబస్టాండ్ పరిధిలోని బాబు జగజీవన్ రాం హాల్ నందు ది బుధవారం సాయంత్రం 4:00 గంటలకు జనసేన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త & దుర్గ మల్లేశ్వరి స్వామి వార్ల ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తంబళ్ళపల్లి రమాదేవి అధ్యక్షతన జనసేన ఉద్యమి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జనసేన నాయకులు, నందిగామ,రాజుా చైర్మన్ కొట్టె. హరికృష్ణ (బద్రి) పేర్కొన్నారు. జనసేన ఉద్యమి " క్రియాశీలక సభ్యత్వ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ క్రియాశీలక సభ్యత్వ నమోదు సమన్వయకర్త, ప్రభుత్వ విప్ & నర్సాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ మరియు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ సామినేని ఉదయభాను హాజరుకానున్నట్లు బద్రి తెలిపారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలకి అనుగుణంగా ప్రతి ఒక్క జన సైనికుడు ఉద్యమి సభ్యత్వాన్ని విజవంతం చేయాలనీ పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు చాల కీలకమని బద్రి వెల్లడించారు. ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా పార్టీ పటిష్టతకు దోహదపడాలని, బూతు స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ సభ్యత నమోదు అత్యంత ముఖ్యమని , దీనివలన ప్రజల వద్దకు పార్టీని మరింత చేరువగా తీసుకెళ్లే అవకాశం గా భావించాలనీ బద్రి తెలియజేశారు.

# ప్రతిష్టాత్మకంగా ఏపీఎల్ 2026 సీజన్ 5 నిర్వహణకు ఏర్పాట్లు

## ఏసీఏ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో జరిగిన ఏపీఎల్ ఫ్రాంచైజీస్ ఓనర్స్ మీట్

## మీడియా సమావేశంలో ఏపీఎల్ 2026 సీజన్ -5 వివరాలు వెల్లడి

## ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం




**కృష్ణాజిల్లా బ్యూరో మార్చి 03 వార్త సంధ్య :** విజయవాడ, ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ -5 ను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు తెలిపారు. విజయవాడ పటమటలోని ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఏపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్స్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీజన్‌లో పాల్గొననున్న 7 జట్ల ఓనర్స్ హాజరై ఏపీఎల్ సీజన్-5 నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఎపీఎల్ ఫ్రాంచైజీస్ ఓనర్స్ మీట్ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగరావు మాట్లాడుతూ.గత సీజన్ కంటే భిన్నంగా , ఘనంగా ఏపీఎల్ సీజన్-5 ఉంటుందన్నారు. సీజన్ విజయవంతంకు క్రీడాకారులు ఎంత ముఖ్యమో జట్ల యజమానులు కూడా అంతే ముఖ్యమని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ భావిస్తోందన్నారు. గత సీజన్ వరకు మ్యాచ్‌లు విశాఖపట్నంకు మాత్రమే పరిమితం కాగా, ఈ సీజన్‌లో విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో సైతం మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఏపీఎల్ సీజన్ -5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు ధన్యవాదాలుతెలుపుతున్నామన్నారు. ఈ సీజన్-5లో మ్యాచ్‌లు జరిగేందుకు వీలుగా రూ.35 కోట్లతో మంగళగిరి స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. మ్యాచులు జరిగే ప్రతి స్టేడియంలోనూ వేలాది మంది కూర్చుని మ్యాచ్‌లను చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత సీజన్‌లో ఏపీఎల్ సాంగ్‌కు విశేష ఆదరణ లభించిందని, ఏపిఎల్ అంటే ప్రతి ఒక్కరికీ తెలిసే వీలు కలిగిందన్నారు.గ్రామీణ స్థాయిలో కూడా క్రికెట్ క్రీడాకారులకు దోహద పడేలా ఈ ఏడాది సీజన్ ఉండబోతోందని తెలిపారు. తద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో క్రికెట్ బలపడటానికి ఏపీఎల్ దోహదపడుతుందన్నారు.. క్రీడాకారులకు మేలు జరిగేలా క్రీడాకారుల ఆక్షన్ అమౌంట్‌ను కూడా రూ.45 లక్షల నుంచి 55 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గత సారి కంటే ముందుగానే ఈ దఫా సీజన్ ప్రారంభం అవుతుందని, సీజన్-5 మ్యాచ్‌లు జూన్‌లో ఉంటాయన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) మాట్లాడుతూ...ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) 2026 సీజన్ ఏ విధంగా విజయవంతంగా నిర్వహించాలననే దానిపై సమావేశం జరిగిందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఏపీఎల్ ప్రభావం ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా ఏర్పాట్లు చేసామని తెలిపారు.గతసారి విశాఖపట్నంకి ఏపీఎల్ పరిమితమైందనీ, ఈసారి ఆ విధంగా కాకుండా విశాఖపట్నం తో పాటుగా రాజధాని అమరావతి ప్రాంతమైన మంగళగిరి, కడప స్టేడియం లలో మ్యాచ్‌లు జరుగుతాయని వివరించారు.రానున్న కాలంలో ఏపీఎల్ ప్రధాన కార్యాలయం మంగళగిరి క్రికెట్ స్టేడియం కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఏపీఎల్ సీజన్ మ్యాచ్‌ల నిర్వహణకు మంగళగిరి స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామనీ, రెండు నెలల వ్యవధిలో స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. కడప స్టేడియంలో సైతం చిన్నచిన్న పనులు పూర్తిచేసి ఈ సీజన్ ఏపీఎల్ మ్యాచులు అక్కడ జరిగేలా చూస్తామన్నారు.రూరల్ క్రికెట్ అనే నినాదంతో పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చేయూతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఆ క్రమంలో కాకినాడ, భీమవరం , అనంతపురం లలో కూడా క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్లు జరిగేలా స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగళూరు తరహాలో విజయవాడ మూలపాడు స్టేడియంను.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈసారి ఏపీఎల్ సీజన్ ప్రిపరేషన్ మ్యాచ్లను సైతం అన్ని ప్రాంతాలలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని నియోజకవర్గాలలోనూ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఏసీఏ కార్యాచరణ రూపొందించిందన్నారు. అందుకు నాందిగా జరుగుతున్న ఏపీఎల్ సీజన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఏపీఎల్ పై మీడియా అవగాహన కల్పిస్తే గ్రామీణ పేద క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంగళగిరి, కడపలలో కూడా జోనల్ మ్యాచ్‌లు కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ.ఏపీఎల్ సీజన్ నిర్వహణ గురించి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 7 టీంల యజమానులతో జరిగిందని తెలిపారు. ఏపీఎల్ సీజన్ విశాఖ, మంగళగిరి, కడప స్టేడియాలలో జరుగుతుందన్నారు. సీజన్లో పాల్గొనే క్రీడాకారుల ఆక్షన్ ఏప్రిల్ 25న ఉంటుందన్నారు. జూన్ 3వ తేదీ సీజన తొలి మ్యాచ్ మంగళగిరిలో జరుగుతుందన్నారు. జూన్ 28న విశాఖపట్నంలో ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నారు. ఈసారి డొమెస్టిక్ జిల్లా మ్యాచులను రెండు నెలలు ముందుగానే నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారుల ఆక్షన్ ఏప్రియల్ 25న ఉంటుందని తెలిపారు. ప్రతిభను క్రీడాకారుల ను ఎంపిక చేసి ఏపీఎల్ నిర్వహిస్తామని, ఈసారి ఏపీఎల్ లో ఐపీఎల్ మ్యాచ్లలో ఆడిన నితీష్ రెడ్డి వంటి వారు కూడా ఓ జట్టులో ఆడతారని తెలిపారు. ఏపీఎల్ పూర్తయ్యే వరకు ప్రతి జట్టుకు రిటైర్డ్ పోలీస్ అధికారిని ఎతిక్ ఆఫీసర్గా పెడుతున్నామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో .... భీమవరం బుల్స్ టీం ఓనర్ కె. శివనాద్, ఐసిఏ సభ్యులు వైయస్ రంగనాథ్, ఏసీ ఏ కౌన్సిలర్ విష్ణు దంత్ , తుంగభద్ర వారియర్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్, భీమవరం బుల్స్ , విజయవాడ సన్ షైనర్స్, కాకినాడ కింగ్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ యజమానులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో డా. పిల్లలమర్రి భావనకు (ఎంపీహెచ్) 'బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్' గా గుర్తింపు



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 03:** 'బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్' అవార్డు సాధించిన యువ వైద్య నిపుణురాలు సమాజ సేవను తన జీవన ధ్యేయంగా తీసుకుని ఆరోగ్య రంగంలో విశేష కృషి చేస్తున్న వనస్థలిపురం ప్రశాంత్ నగర్ వాస్తవ్యులు పి. శ్రీనివాస్, శోభ కుమార్తె డా. పిల్లలమర్రి భావనకి ప్రతిష్టాత్మకమైన 'బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్' అవార్డు దక్కింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని మెగా ఈవెంట్స్ నిర్వహించిన టాలెంట్ ఐకానిక్ అవార్డ్స 2025-26 కార్యక్రమంలో ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.పేదలకు ఉచిత వైద్య సహాయం, రక్తదాన శిబిరాల నిర్వహణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం వంటి సేవల ద్వారా భావన ప్రత్యేక గుర్తింపు పొందారు. సమాజంలో సేవాభావం పెంపొందించడంలో ఆమె చేసిన కృషి ప్రశంసనీయం అని నిర్వాహకులు పేర్కొన్నారు. లక్డీకాపూల్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలో జరిగిన వేడుకలో ప్రముఖులు అంబికా దర్బార్ బత్తి మరియు సినీ నిర్మాత మరియు నటుడు బాబు మోహన్ సమక్షంలో ఆమెకు ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక సేవాకారులు, అతిథులు భావన ని అభినందించారు.సేవా రంగంలో మరింత ముందుకు సాగాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి మెగా ఈవెంట్ చైర్మన్ శిరీషా రెడ్డి పాల్గొన్నారు.

# దుబ్బాకలో పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాలుగా




**దుబ్బాక ప్రతినిధి మార్చి 3 (వార్త సంధ్య ) :** వేద సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక మండలం ధర్మాజీపేట గ్రామ నివాసి, దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. "మనమే సంతోషంగా ఉంటే సరిపోదుడ పదిమంది ఆకలి తీర్చాలి" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే వనం రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేద సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారి సందీప్ మాట్లాడుతూ "మానవసేవయే మాధవసేవ" అని పేర్కొన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి సందర్భాల్లో ఖర్చు చేసే మొత్తంలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తే సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వచ్చి తమ ప్రత్యేక రోజులను సేవా కార్యక్రమాలుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లి రవితేజ, పి. కనకరాజు, సాయి కృష్ణ, నస్కంటి మహేష్, పూస ప్రశాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్ రెడ్డి నగర్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి చేతుల మీదుగా శ్రీ పరాభవనామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ



**హయత్‌నగర్ ప్రతినిధి, వార్త సంధ్య,మార్చి 03:** వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి చేతుల మీదుగా శ్రీ పరాభవనామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కావించారు. ఈ సందర్భంగా దేవాలయం తరపున కార్యదర్శి లక్ష్మీనారాయణ, పెల్లూరి సత్యనారాయణమూర్తి, సిహెచ్ మంగపతి రావు,భావన శ్రీనివాస్ మొదలైన పెద్దలు ఈ పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పరాభనామ సంవత్సరం అందరికీ విజయవంతంగా ఉండాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు, దేవాలయం తరఫున మరియు వనస్థలిపురం భక్త సమాజం తరఫున మొద్దు లచ్చి రెడ్డి కి సత్కార కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్ వి ఆర్ కె మూర్తి, సీతారామ శర్మ , తాతయ్య , పరమేష్ , దుర్గా ప్రసాద్, మహంకాళి రామకృష్ణ మరియు వనస్థలిపురం భక్త సమాజం కార్యవర్గ సభ్యులు మరియు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కార్యవర్గ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మెఘా మాలకి 'సేవా రత్న' అవార్డు అందచేసిన అంబికా దర్బార్ బత్తి చైర్మన్ సినీ నిర్మాత అంబికా కృష్ణ



**హయత్‌నగర్ ప్రతినిధి, వార్త సంధ్య,మార్చి 03:** సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన ఆర్.జీ.ఐ ఎయిర్‌పోర్ట్ పహాడీషరీఫ్ మరియు వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ గా పని చేసి రిటైర్డ్ అయిన కోటగడ్డ మెఘా మాలకి సేవా రత్న ఐకానిక్ అవార్డు లభించింది. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన మెగా ఈవెంట్స్2025-26 అవార్డుల కార్యక్రమంలో ఆమెను ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన సమయంలో ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించిన మెఘా మాల పదవీ విరమణ అనంతరం కూడా సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొంటున్నారు. పేదలకు సహాయం, మహిళల సంక్షేమం, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో విశేష కృషి చేయడంతో ఈ అవార్డుకు ఎంపికైనట్లు నిర్వా హకులు తెలిపారు. లక్డీకాపూల్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం, భాస్కర ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకలో ప్రముఖ సినీ నిర్మాత, అంబికా దర్బార్ బత్తి చైర్మన్ అంబికా కృష్ణ చేతుల మీదుగా మెఘా మాల కి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.అవార్డు రావడం పట్ల మెఘా మాల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఈవెంట్ చైర్మన్ శిరీషా రెడ్డి పాల్గొన్నారు.

# కొండగట్టులో 38వ గిరి ప్రదక్షిణ ఘనంగా సంకల్ప కర్త ఆత్యారా మహారాజ్ స్వామీజీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



**చేవెళ్ల, మార్చి 3(వార్త సంధ్య) :** కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో 38వ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సంకల్ప కర్తగా ఆత్యారా మహారాజ్ స్వామీజీ వ్యవహరించగా,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.భక్తులు స్వామివారి సన్నిధిలో కూర్చొని స్మరణలో పాల్గొన్నారు. భక్తులతో నిండిపోయింది. స్వామి వారి చిన్న జయంతి ఏప్రిల్ నెలల్లో స్వామివారి ఉత్సవాలు జరుగును కొండగట్టు లో వృద్ధులు,



మహి ళలు, యువతతో పాటు చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం గ్రామీణ భక్తి వాతావరణాన్ని ప్రతిబింబించింది. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకోగా, మరికొందరు కుటుంబ సమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టూ భజనలు, నామస్మరణలు మార్మోగుతూ ఆ ప్రాంతమంతా తలపించేలా మారింది.. నిలిచింది. సేవా కార్యక్రమంలో కొండగట్టు యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు స్వామివారి నామస్మరణతో కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ పూర్తి చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానం పరిసరాలు జై శ్రీరాం నినాదాలతో మార్మోగాయి.భక్తులకు తాగునీరు, ప్రసాదం వంటి సౌకర్యాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు.కార్యక్రమం ఈ కార్యక్రమంలో శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి భక్తుడైన రవీందర్ శ్రీమత మెడికల్ శంకర్పల్లి

# బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో కేరళలో 20 మంది మృతి

**కేరళను వణికిస్తున్న బ్రెయిన్ ఈటింగ్ అమీబా**

**ఇప్పటి వరకు 69 కేసుల నమోదు**

**మృతుల్లో మూడు నెలల పసికందు కూడా**



'బ్రెయిన్-ఈటింగ్ అమీబా'గా పిలుస్తున్న నాగ్లేరియా ఫౌలెరీ కారణంగా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం) వ్యాధి కేరళను వణికిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 69 కేసులు నమోదు కాగా, వారిలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధికి గురైనవారిలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం గమనార్హం. ఈ అమీబా వెచ్చని, నిల్వ ఉన్న మంచినీటిలో నివసిస్తుంది. ముఖ్యంగా చెరువులు, నదులు, సరైన క్లోరినేషన్ లేని స్విమ్మింగ్ పూల్స్‌లో ఇది ఎక్కువగా ఉంటుంది. ఈ అమీబా కలుషితమైన నీటిలో స్నానం చేయడం లేదా ఈత కొట్టడం ద్వారా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుండి మెదడుకు చేరుకుని, మెదడు కణజాలాన్ని వేగంగా నాశనం చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన మెదడు వాపుకు దారితీస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభంలో సాధారణ జ్వరం లేదా మెదడువాపు వ్యాధిని పోలి ఉంటాయి. వాటిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు, మెడ పట్టేయడం, మూర్ఛ వంటివి ఉంటాయి. వ్యాధి ముదిరే కొద్దీ, స్పృహ కోల్పోవడం, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మరణాల రేటు 97 శాతం కాగా, కేరళలో మెరుగైన నిర్ధారణ, చికిత్స వల్ల మరణాల రేటు 24 శాతంగా ఉంది. కేసుల పెరుగుదల నేపథ్యంలో, కేరళ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్‌ను ప్రకటించింది. ప్రతి ఎన్సెఫాలిటిస్ కేసును నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల అమీబా కేసులను త్వరగా గుర్తించడం సాధ్యమైంది. ప్రజలు కలుషిత నీటిలో స్నానం చేయకుండా, ఈత కొట్టకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్య శాఖ సూచించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యాప్తిపై నిఘా పెట్టింది. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) సహాయంతో చర్యలు తీసుకుంటోంది. ఈ వ్యాధి విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# అంతరించిపోతున్న పక్షి జాతి కోసం 50 కోట్లు ఖర్చు

**అత్యంత అరుదైన పక్షి 'కలివికోడి' సంరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి**

**కొండూరు సమీపంలో 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు**

**తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో గుర్తింపు**

అంతరించిపోతున్న ఓ పక్షి జాతిని సంరక్షించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లల్లో ఖర్చు చేస్తున్నాయి. ఏకంగా 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు చేశాయి. ఎనభైలలోనే అంతరించిపోయిందనుకున్న పక్షి 'కలివికోడి' కోసం తిరుపతి ఎస్వీయూ పరిశోధకుల బృందం నాలుగేళ్ల పాటు అన్వేషణ జరిపింది. వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు ప్రాంతంలోని లంకమలలో 2002లో ముంబయి నేచురల్ హిస్టరీ సొసైటీ ఈ పక్షి పాదముద్ర, కూతను రికార్డు చేసింది. జిల్లాలోని కొండూరు సమీపంలోని చిట్టడవుల్లో ఈ పక్షుల జాడ కనిపించడంతో ప్రభుత్వం అక్కడ 3 వేల ఎకరాల్లో శ్రీలంకమల్లేశ్వర అభయారణ్యాన్ని ఏర్పాటుచేసింది. అక్కడ కలివికోడి ఉనికిని గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 కోట్ల వరకూ వెచ్చించాయి. పక్షి పరిశోధక బృందం సభ్యులు గత జులై, ఆగస్టు నెలల్లో అక్కడ వారాల తరబడి పరిశోధనలు సాగించి ఈ పక్షిని గుర్తించారు. వాటి కూతను రికార్డు చేశారు. కలివికోడి సుమారు 27 సెంటీమీటర్ల పొడవు ఉంటుందని, దీని కూత దాదాపు 200 మీటర్ల దూరం వరకు వినిపిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎగిరే సామర్థ్యం లేకపోవడంతో కలివికోడి దట్టమైన పొదల్లో నివసిస్తుంటుందని తెలిపారు. పగటిపూట నిద్రించడం, రాత్రిపూట ఆహారం కోసం అన్వేషించడం కలివికోడి లక్షణమని, గులక రాళ్లను సేకరించి వాటి మధ్య గుడ్లు పెడతాయని పేర్కొన్నారు. తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో కలివికోడి కనిపించిందని పరిశోధకులు తెలిపారు. అనంతరం 1985 జనవరి 5న రెడ్డిపల్లె వాసి చిన్న ఐతన్న ఈ పక్షిని పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ఈ జాతి అంతరించిపోయినట్లు పక్షిశాస్త్ర నిపుణులు చెబుతూ వచ్చారు.

# మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి లేకుంటే మీకు భారీ జరిమానా తప్పదు..

హైదరాబాద్: ప్రభుత్వం ప్రతి ఐదేళ్లలో ప్రజలకు ఏదో ఒక మెలిక పెడుతోంది. ఇప్పుడు తాజాగా సిమ్ కార్డుల పరిమితిపై దృష్టి సారించింది. గతంలో గుర్తింపు కార్డు ఏదో ఒకటి ఉంటే సరిపోయేది. తర్వాత రాను రాను నియమాలు పెంచేశారు. గతంలో రెసిడెన్స్ సర్టిఫికేట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, కేస్ట్ సర్టిఫికేట్ ఇలా ఉంటుండేవి. వాటి తర్వాత రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు అంటూ నియమాలు పెంచేశారు. ఇప్పుడు తాజాగా మీకు ఎన్ని సిమ్ కార్డులు ఉండాలో ఆంక్ష పెడుతున్నారు. అసలు టెలికామ్ చట్టం ఏమి చెబుతోంది? ఒక వ్యక్తి (జమ్మూకశ్మీర్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాలు తప్పించి) ఏ రాష్ట్ర పౌరుడైనా తన పేరిట తొమ్మిది వరకు సిమ్ కార్డులు కలిగి ఉండొచ్చని నియమం ఉంది. కొత్త టెలికామ్ చట్టం 2023 ప్రకారం నిర్ధారించిన దానికన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే బాధ్యుడిని చేస్తారు. మీరు ఆరు లేక తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే మీరు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. మొదటి సారి చేసే అపరాధానికి రూ. 50000 పెనాల్టీ, తర్వాత అదే తప్పు చేస్తే రూ.200000 వరకు పెనాల్టీ పెరుగుతుంది. ప్రస్తుతానికి సిమ్ కార్డులపై పరిమితి ఖచ్చితంగా ఆచరించనప్పటికీ, మోసపూరితంగా సిమ్ కార్డులు తీసుకుంటే మూడేళ్ల జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమాన పడే అవకాశం ఉంది. నిర్ణీత పరిమితికి మించి మీరు సిమ్ కార్డులు కలిగి ఉంటే, లేదా మీ పేరిట వేరే వారు సిమ్ కార్డులు తీసుకున్నా మీరు భాధ్యులు కావొచ్చు. మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులున్నవి ట్రాక్ చేసుకోండి. మీ పేరు మీద వేరే వారు సిమ్ కార్డు తీసుకుని మోసపూరిత వ్యవహారాలకు ఉపయోగిస్తే%ా%మీకు ముప్పు రావొచ్చు. అందుకనే మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయన్నది చెక్ చేసుకోండి. అందుకు మీరు 'సంచార్ సాథీ' స్టెప్ అనే పోర్టల్ కు వెళ్లి అప్పుడప్పుడు చెక్ చేసుకోవాలి. సంచార్ సాథీ పోర్టల్ మీ ఆధార్ కార్డుతో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చూపుతుంది. దానిలో మీకు మూడు ఆప్షన్లు కనిపిస్తాయి- అవి: 'నాట్ మై నంబర్', 'నాట్ రిక్వయిర్డ్', 'రిక్వయిర్డ్' అని మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు మీకు కావలసిన ఆప్షన్ పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. తన పేరిట తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులున్న వారు రీ-వెరిఫికేషన్ చేసుకోవలసి ఉంటుంది. మీ మొబైల్ నంబర్ రీ-వెరిఫికేషన్ కోసం ఫ్లాగ్ అయి ఉంటే మీరు మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. ఆ మూడు ఆప్షన్లు: సరెండర్/ ట్రాన్స్ ఫర్/ డిస్ కనెక్షన్. నిర్ధారిత సంఖ్య కన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే మీకు నోటీస్ రావొచ్చు. నోటీసు రాక ముందే మీరు మీ పరిమితిలో ఉంటే మీకు ఎలాంటి పెనాల్టీ పడదు. కానీ నోటీసు వచ్చిందో పెనాల్టీ తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక తస్మాత్ జాగ్రత్త!

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**

**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 03:** దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్) ఆధ్వర్యంలో నాగోలు లోని శుభం కన్వెన్షన్ హాలు లో సోమవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉప్పల శ్రీనివాస్ గుప్త ఎల్బీ నగర్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి ,ఎమ్మెల్సీ సురభి వానిదేవి లతోపాటు ఐవీఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయ కులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్య వైశ్యులకు మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ గా డిప్యూటీ మేయర్ గా చైర్మెన్ లుగా కౌన్సిలర్ గా అవకాశం కల్పిం చాడు అని ఆయన అన్నారు. ఎన్నో యేండ్ల ఆకాంక్ష ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుంది అని ఆయన అన్నారు.

**మహిళా శక్తి దేశాభివృద్ధికి మూలస్తంభం**

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఒకప్పుడు వంటింటికే పరిమితమవుతున్న మహిళలు నేడు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాలు, రాజకీయాలు, సాంకేతిక రంగాలలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, స్వయం ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్న అవకాశాలకే పరిమితం కాకుండా, మరిన్ని అవకాశాలను స్వయంగా వెతుక్కుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతూ మహిళ బాగుంటేనే కుటుంబం బాగుంటుందని, కుటుంబం బాగుంటేనే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి సాధిస్తాయని వారు స్పష్టం చేశారు.

**మహిళలపై వేధింపుల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు అవసరం**

సమాజంలో ఇంకా అనేక మహిళలు వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలులో లోపాల వల్ల సమస్యలు కొనసాగుతున్నాయని, మహిళల గౌరవం కాపాడేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత, సమాన హక్కులు, ఆర్థిక స్వేచ్ఛ సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు.

**ఐవీఎఫ్ సేవా కార్యక్రమాలకు ప్రశంసలు**

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ సేవాభావంతో పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల మహిళలకు అండగా నిలుస్తోందని వక్తలు అభినందించారు. సెంట్రల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెంపొందించే ఉద్దేశంతో చేతివృత్తి పనుల ప్రోత్సాహం, కుట్టు యంత్రాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయమని తెలిపారు.

అలాగే వక్తలు మాట్లాడడం జరిగింది. ఇలాంటి సేవ కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని కోరడం జరిగింది. 5 గురికి కుట్టి మిషన్ లు అందజేయడం జరిగింది.

**మహిళల సందేశాలతో సభ ఉత్సాహభరితం**

కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు పాల్గొని తమ అనుభవాలు, విజయగాథలు, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను పంచుకున్నారు. మహిళల ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు ప్రతిఫలించిన ఈ వేడుక ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. చివరిగా, మహిళా సాధికారతే సమాజ పురోగతికి మార్గమని, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని గుర్తించి ముందుకు సాగాలని వక్తలు ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, ,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, సినీనటుడు మాజీమంత్రి బాబు మోహన్, సినీ నటులు కవిత, నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాని ,కరాటే కళ్యాణి, బిజెపి నాయకులు చికోటి ప్రవీణ్, ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళ అధ్యక్షురాలు చందా భాగ్య లక్ష్మి , మంజుల, నాయకులు కక్కిరాల రమేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ గుప్త, యూత్ అధ్యక్షుడు కట్ట రవి గుప్త, కోశాధికారి నరేష్ గుప్త ముత్యాల సత్తయ్య , మూర్తి కాచం కృష్ణమూర్తి ఐ.వి.ఎఫ్ నాయకులు,మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కొత్త ఆవిష్కరణల రూపకల్పనకు కృషి చేయాలి

**ప్రముఖ జియోస్పెషియల్ నిపుణులు రామమూర్తి**

**తాడేపల్లిగూడెం, మార్చి 3 (వార్త సంధ్య) :** శాస్త్ర, సాంకేతిక రంగాల్లో యువ ఇంజనీర్లు, పరిశోధకులు కొత్త ఆవిష్కరణల రూపకల్పనకు కృషి చేయాలని ప్రముఖ జియో స్పెషియల్, కార్టోగ్రఫీ నిపుణులు డాక్టర్ విష్ణువర్జుల ఎస్.వి. ఎస్.ఎస్.ఎస్.రామమూర్తి సూచించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మెకానికల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశాభివృద్ధిలో జియో స్పెషియల్ సాంకేతికతల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధి డాక్టర్ రామమూర్తి మాట్లాడుతూ రిమోట్ సెన్సింగ్, జిఐఎస్, జిపిఎస్, కార్టోగ్రఫీ వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులు వ్యవసాయం, పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, విపత్తుల నిర్వహణ వంటి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. వరదలు, తుఫానులు, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ఉపగ్రహ డేటా వినియోగం ప్రాముఖ్యతను ఉదాహరణలతో తెలియజేశారు. చంద్రయాన్ 3 విజయాన్ని ప్రస్తావిస్తూ భారత అంతరిక్ష రంగంలో ప్రపంచ స్థాయిలో సాధించిన గౌరవాన్ని గుర్తు చేశారు. అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక అభివృద్ధికి అనుసంధించాలని సూచించారు. తాను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్.ఆర్.ఎస్.సి), ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో నాలుగు దశాబ్దాల పాటు దేశానికి సేవలందించానని, తన సేవాకాలంలో నిర్వహించిన జాతీయ ప్రాజెక్టులు, మ్యాపింగ్ వ్యవస్థల అభివృద్ధి, డిజిటల్ కార్టోగ్రఫీలో జరిగిన పరిణామాలు, భువన వంటి ప్లాట్ ఫారమ్ ల రూపకల్పనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.



ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ గా వ్యవహరించిన ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంపొందుతుందని వివరించారు. జియో స్పెషియల్ టెక్నాలజీలలో ఉన్న ఉపాధి అవకాశాలు, ఉన్నత విద్య అవకాశాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రామమూర్తిని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.సంతోష్ కుమార్, అసోషియేషన్ ప్రతినిధులు సాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ హిమబిందు, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అసలు పెట్టాల్సిన కేసు ఏంటి..? పెట్టిన కేసు ఏంటి..?

**ఎల్బీనగర్ ప్రతినిధి, మార్చి 03(వార్త సంధ్య):** నిల్వ ఉంచిన కుళ్లిన చికెన్ విక్రయాల ఆరోపణలతో ఇటీవల సీజ్ చేసిన రెడ్డి చికెన్ మార్కెట్ షాప్ మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. అధికారుల చర్యలు కేవలం తూతూ మంత్రంగానే జరిగాయా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ప్రజా ఆరోగ్యానికి ముప్పుగా మారిన ఘటనలో కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అధికారులు, కొద్ది రోజుల్లోనే షాప్ తిరిగి తెరుచుకోవడంతో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదు మేరకు ఉప్పల్ జోన్ వెటర్నరీ అధికారులు తనిఖీలు నిర్వహించి, సరైన కోల్డ్ చైన్ నిర్వహణ లేకుండా నిల్వ ఉంచిన 125 కిలోల చికెన్‌ను స్వాధీనం చేసుకుని జిహెచ్ఎంసి చట్టం సెక్షన్ 521/487 కింద కేసు నమోదు చేశారు. అయితే కేసు నమోదు అయిన కొద్ది రోజులకే వ్యాపారం మళ్లీ ప్రారంభమవడం అధికారుల చర్యలపై సందేహాలకు తావిస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం ప్రారంభంలో కఠిన చర్యలు తీసుకున్నట్టు ప్రచారం చేసినప్పటికీ, తర్వాత బలహీనమైన సెక్షన్లు నమోదు చేయడం వల్లే షాప్ యజమాన్యం సులభంగా బయటపడిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి ఉంటే వ్యాపారం తిరిగి ప్రారంభించే పరిస్థితి ఉండేదే కాదని వారు అంటున్నారు."ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్న వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి సాధారణ సెక్షన్లతో కేసులు పెట్టడం ఎందుకు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.వైద్య నిపుణుల హెచ్చరికల ప్రకారం నిల్వ మాంసం వినియోగం ఫుడ్ పాయిజనింగ్, ఇన్ఫెక్షన్లు మరియు ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో షాప్ మళ్లీ ప్రారంభం కావడం ప్రజల్లో భయాందోళనలకు కారణమైంది.

**ఫుడ్ సేఫ్టీ నిబంధనల ప్రకారం**

పరిశుభ్రత, సరైన నిల్వ ఉష్ణోగ్రత, వెటర్నరీ సర్టిఫికేషన్ తప్పనిసరి అయినప్పటికీ అమలు స్థాయిలో పర్యవేక్షణ






లోపిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజా సంఘాలు ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. కేసు నమోదు తర్వాత తీసుకున్న చర్యలు, షాప్ తిరిగి ఎలా ప్రారంభమైంది, ఎవరి అనుమతులతో కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాయి.ప్రజల ఆరోగ్య భద్రత ప్రభుత్వ యంత్రాంగపు ప్రాథమిక బాధ్యత అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

**పెట్టాల్సిన అసలు కేసు ఏంటి..?**

ఆహార భద్రత నిబంధనల ప్రకారం కుళ్లిన లేదా వినియోగానికి అనర్హమైన మాంసం విక్రయిస్తే: ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006 సెక్షన్ 26 & 27 అన్ సేఫ్ ఫుడ్ విక్రయం సెక్షన్ 59 ప్రమాదకర ఆహారం వల్ల ఆరోగ్య హాని

**శిక్షలు:**

6 నెలల నుండి జీవిత ఖైదు వరకు జైలు శిక్ష (హాని తీవ్రతపై ఆధారితం) 1 లక్ష నుండి 10 లక్షల వరకు జరిమానాప్రజలకు వ్యాధి లేదా ప్రాణహాని జరిగితే క్రిమినల్ కేసు నమోదు చేయవచ్చు. బి.ఎన్.ఎస్ (భారతీయ న్యాయ సంహిత) సెక్షన్లు బి.ఎన్.ఎస్ 272 కలుషిత ఆహారం విక్రయం బి.ఎన్.ఎస్ 273 హానికర ఆహారం విక్రయం బి.ఎం.ఎస్ 269 / 270 వ్యాధి వ్యాప్తికి దారితీసే నిర్లక్ష్యం

**అధికారులు పెట్టిన కేసు ఏంటి..?**

ఉప్పల్ జోన్ వెటర్నరీ అధికారి: జిహెచ్ఎంసి యాక్ట్ సెక్షన్ 521 / 487 కింద కేసు నమోదు చేశారు.

**ఈ సెక్షన్లు ప్రధానంగా: అనుమతి ఉల్లంఘనలు**

పరిశుభ్రత లోపాలు మున్సిపల్ నిబంధనలు పాటించకపోవడం వంటి పరిమిత ఉల్లంఘనలకు మాత్రమే వర్తిస్తాయి. దీంతో ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి తీవ్ర ఆరోగ్య ప్రమాదంగా పరిగణించాల్సిన కేసు చిన్న మున్సిపల్ కేసుగా మారిందా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

# స్పీకర్ పదవికి వన్నె తెచ్చిన విలువల శిఖరం శ్రీపాద

**పదవి అంటే అధికారం కాదు... బాధ్యత అని చాటి చెప్పిన దార్శనికుడు**

**దుద్దిళ్ల శ్రీపాద రావు రాజకీయం.. నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

**కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్**

**పెద్దపల్లి, మంథని,మార్చి 03(వార్త సంధ్య) :** స్పీకర్ వ్యవస్థకే వన్నె తెచ్చిన విలువల శిఖరం శ్రీపాదరావు అని కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్ కొనియాడారు. రాజకీయాల్లో పదవి అనేది నెత్తిన పెట్టుకునే కిరీటం కాదు, అది బాధ్యత అని చాటిచెప్పిన దార్శనికుడన్నారు. సోమవారం హైటెక్ సిటీలోని శిల్పాకళా వేదికలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూటీ ఖాదర్ ఫరీద్ మాట్లాడుతూ.. సర్పంచ్ నుంచి స్పీకర్ వరకు ఎదిగిన శ్రీపాద రావు రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం లేకపోతే అది అధికారం అవుతుంది తప్ప సేవ కాదని బలంగా విశ్వసించారన్నారు. చివరి వరకూ.. ప్రజా సేవే శ్వాసగా విలువలతో కూడిన రాజకీయం చేశారన్నారు. ప్రజాప్రతినిధి సరిగ్గా పనిచేయకపోతే వెనక్కి పిలిచే "రీకాల్" విధానాన్ని మనస్ఫూర్తిగా సమర్థించిన గొప్ప ప్రజాస్వామ్యవాది శ్రీపాద రావు అని అన్నారు. స్పీకర్‌గా ఉన్నప్పుడు అధికార, ప్రతిపక్షాలకు సమాన అవకాశం కల్పించి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడారన్నారు. ఒక నాయకుడు ఎలా బతకాలో మాత్రమే కాదు, చనిపోయిన




తర్వాత కూడా ప్రజల గుండెల్లో ఎలా బతికి ఉండాలో నిరూపించిన ధన్యజీవన్నారు. రాజకీయాల్లో నైతికత, పార్లమెంటరీ విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి మహనీయులు చూపిన అనుసరణీయమన్నారు. సభాపతి హోదాలో ఆయన నెలకొల్పిన ప్రమాణాలు నేటి తరుణంలో ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం ఉన్నా




లేకున్నా ప్రజల కోసం ఆయన పడిన తపన... నేటి తరం నాయకులకు ఒక పాఠ్యపుస్తకమన్నారు. శ్రీపాదరావు కేవలం చట్టసభకే పరిమితం కాలేదని, సామాజిక ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో కూడా అమాయకులను రక్షించేందుకు రాజ్యాంగ పరిధిలో ఉండి ధైర్యంగా పోరాడారని గుర్తు చేశారు. ఆయన చూపిన విలువల బాటలో పయనిస్తూ, తండ్రికి తగ్గ తనయుడిగా, నిబద్ధత గల నాయకుడిగా మంత్రి శ్రీధర్ బాబు ప్రజా సేవలో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లోనూ కొనసాగించాలని సూచించారు. "ప్రజా క్షేత్రంలో సాటి మనిషి కోసం ఎలా నిలబడాలి, కష్టాల్లో ఉన్నవారికి ఎలా అండగా నిలవాలనే నైతిక విలువల్ని మా నాన్న మాకు వారసత్వంగా ఇచ్చారు. తనను నమ్ముకున్న ఒక సామాన్య కార్యకర్త ఇంటికి వెళ్తూ, ప్రజల మధ్యే ఆయన అమరుడయ్యారు. తన ఊపిరి ఆగిపోయే వరకు ప్రతి అడుగు ప్రజల కోసమే వేశారు" అని శ్రీపాద రావు తనయుడు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని, అదే నిబద్ధతతో ప్రజా సేవలో ముందుకు సాగుతానన్నారు. కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్, ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, ఆది శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అరికెపూడి గాంధీ, మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు



# ఉదయాన్నే బ్రష్ చేయొద్దు బోలెడు లాభాలు మిస్



మార్నింగ్ లేవగానే బ్రష్ చేయడం అందరికీ అలవాటు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఈ పద్ధతిని మానుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. మనం రాత్రి పడుకున్నాక ఉత్పత్తి అయ్యే లాలాజలంలో విటమిన్ బి12 ఉంటుంది. ఈ విటమిన్ ను శరీరం తయారు చేయదు. కాబట్టి ఆహారం లేదా సప్లిమెంట్స్ ద్వారా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి బదులు ఉదయం పూట బ్రష్ చేసేకు ముందే.. నిద్ర లేవగానే నీళ్లు తాగితే ఆ లాలాజలంలోని విటమిన్ బి12 ను చిన్న ప్రేగు శోషించుకుంటుంది అంటున్నారు నిపుణులు. దీనివల్ల దంతక్షయం, దంత సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు. నోటి పుండ్లను నివారించడం, చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం నుంచి నోటి కణజాల సమగ్రత, నరాల పనితీరు, హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వరకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. రక్త కణాలను ఏర్పరచడంలో, డిఎన్ఏ సృష్టి, జీవక్రియకు సహాయపడుతుంది.

# బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో కేరళలో 20 మంది మృతి

### కేరళను వణికిస్తున్న బ్రెయిన్ ఈటింగ్ అమీబా

### ఇప్పటి వరకు 69 కేసుల నమోదు

### మృతుల్లో మూడు నెలల పసికందు కూడా



'బ్రెయిన్-ఈటింగ్ అమీబా'గా పిలుస్తున్న నాగ్లేరియా ఫౌలెరీ కారణంగా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం) వ్యాధి కేరళను వణికిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 69 కేసులు నమోదు కాగా, వారిలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధికి గురైనవారిలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం గమనార్హం.ఈ అమీబా వెచ్చని, నిల్వ ఉన్న మంచినీటిలో నివసిస్తుంది. ముఖ్యంగా చెరువులు, నదులు, సరైన క్లోరినేషన్ లేని స్విమ్మింగ్ పూల్స్‌లో ఇది ఎక్కువగా ఉంటుంది. ఈ అమీబా కలుషితమైన నీటిలో స్నానం చేయడం లేదా ఈత కొట్టడం ద్వారా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుండి మెదడుకు చేరుకుని, మెదడు కణజాలాన్ని వేగంగా నాశనం చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన మెదడు వాపుకు దారితీస్తుంది.ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభంలో సాధారణ జ్వరం లేదా మెదడువాపు వ్యాధిని పోలి ఉంటాయి. వాటిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు, మెడ పట్టేయడం, మూర్ఛ వంటివి ఉంటాయి. వ్యాధి ముదిరే కొద్దీ, స్పృహ కోల్పోవడం, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మరణాల రేటు 97 శాతం కాగా, కేరళలో మెరుగైన నిర్ధారణ, చికిత్స వల్ల మరణాల రేటు 24 శాతంగా ఉంది. కేసుల పెరుగుదల నేపథ్యంలో, కేరళ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్‌ను ప్రకటించింది. ప్రతి ఎన్సెఫాలిటిస్ కేసును నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల అమీబా కేసులను త్వరగా గుర్తించడం సాధ్యమైంది. ప్రజలు కలుషిత నీటిలో స్నానం చేయకుండా, ఈత కొట్టకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్య శాఖ సూచించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యాప్తిపై నిఘా పెట్టింది. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) సహాయంతో చర్యలు తీసుకుంటోంది. ఈ వ్యాధి విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# అంతరించిపోతున్న పక్షి జాతి కోసం 50 కోట్లు ఖర్చు

### అత్యంత అరుదైన పక్షి 'కలివికోడి' సంరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి

### కొండూరు సమీపంలో 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు

### తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో గుర్తింపు



అంతరించిపోతున్న ఓ పక్షి జాతిని సంరక్షించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లల్లో ఖర్చు చేస్తున్నాయి. ఏకంగా 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు చేశాయి. ఎనభైలలోనే అంతరించిపోయిందనుకున్న పక్షి 'కలివికోడి' కోసం తిరుపతి ఎస్వీయూ పరిశోధకుల బృందం నాలుగేళ్ల పాటు అన్వేషణ జరిపింది. వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు ప్రాంతంలోని లంకమలలో 2002లో ముంబయి నేచురల్ హిస్టరీ సొసైటీ ఈ పక్షి పాదముద్ర, కూతను రికార్డు చేసింది.జిల్లాలోని కొండూరు సమీపంలోని చిట్టడవుల్లో ఈ పక్షుల జాడ కనిపించడంతో ప్రభుత్వం అక్కడ 3 వేల ఎకరాల్లో శ్రీలంకమల్లేశ్వర అభయారణ్యాన్ని ఏర్పాటుచేసింది. అక్కడ కలివికోడి ఉనికిని గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 కోట్ల వరకూ వెచ్చించాయి. పక్షి పరిశోధక బృందం సభ్యులు గత జులై, ఆగస్టు నెలల్లో అక్కడ వారాల తరబడి పరిశోధనలు సాగించి ఈ పక్షిని గుర్తించారు. వాటి కూతను రికార్డు చేశారు.కలివికోడి సుమారు 27 సెంటీమీటర్ల పొడవు ఉంటుందని, దీని కూత దాదాపు 200 మీటర్ల దూరం వరకు వినిపిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎగిరే సామర్థ్యం లేకపోవడంతో కలివికోడి దట్టమైన పొదల్లో నివసిస్తుంటుందని తెలిపారు. పగటిపూట నిద్రించడం, రాత్రిపూట ఆహారం కోసం అన్వేషించడం కలివికోడి లక్షణమని, గులక రాళ్లను సేకరించి వాటి మధ్య గుడ్లు పెడతాయని పేర్కొన్నారు.తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో కలివికోడి కనిపించిందని పరిశోధకులు తెలిపారు. అనంతరం 1985 జనవరి 5న రెడ్డిపల్లె వాసి చిన్న ఐతన్న ఈ పక్షిని పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ఈ జాతి అంతరించిపోయినట్లు పక్షిశాస్త్ర నిపుణులు చెబుతూ వచ్చారు.

# 'కళ్లు తిరగడం, తలనొప్పి'గా ఉంటోందా

### మీరూ ఈ తప్పు చేస్తున్నారేమో చెక్ చేసుకోండి!

### డీహైడ్రేషన్ లక్షణాలు - రోజుకు ఎంత వాటర్ తాగాలి?



శరీరానికి తగినంత నీరు అవసరమని డాక్టర్లు పదేపదే చెబుతుంటారు. రోజుకు కనీసం 1.5 నుంచి 2 లీటర్లు నీళ్లు తాగాలంటున్నారు. కానీ, ఈ ఉరుగులు, పరుగుల జీవితంలో చాలామంది ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో డీహైడ్రేషన్‌కు గురవ్వడం, శరీర అవయవాల పనితీరు మందగించడం తదితర సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారు. అయితే డీహైడ్రెషన్‌కు గురైనప్పుడు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

**నిరంతర అలసట :** చాలా మంది రాత్రిళ్లు బాగా నిద్రపోయినప్పటికీ.. ఉదయం అలసటగా ఫీల్ అవుతుంటారు. అందుకు శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండడమే కారణం అంటున్నారు నిపుణులు. నీరు తగ్గినప్పుడు రక్త పరిమాణం తగ్గుతుందని చెబుతున్నారు. దీనివల్ల ఆక్సిజన్, పోషకాలను సరఫరా చేయడానికి గుండె మరింత కష్టపడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

**నెమ్మదిగా మొదలయ్యే తలనొప్పి :** శరీరంలో నీటి శాతం తగ్గిపోయినప్పుడు, మెదడు కణజాలం తాత్కాలికంగా కుంచించుకుపోవచ్చంటున్నారు నిపుణులు. దీనివల్ల ఏర్పడే ఒత్తిడి మార్పులు తలనొప్పికి దారితీస్తుందని పేర్కొంటున్నారు. అయితే, నీరు సరిగా తాగడం వల్ల ఇలాంటి తలనొప్పులు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు తలనొప్పి, అలసట, ఆకలి లేకపోవడం లేదా చక్కెర తినాలనే కోరిక, కండరాల తిమ్మిరి, మలబద్ధకం లాంటి లక్షణాలు కనిపిస్తాయని ఎశ్రీవజవశ్రీఖఅఎశ్రీఱఅఱష అధ్యయనం పేర్కొంది.

**పొడిబారిన చర్మం :** చర్మం మన శరీరంలో అతిపెద్ద అవయవం. డీహైడ్రేషన్‌గా ఉన్నప్పుడు చర్మం కాంతివిహీనంగా లేదా తక్కువ సాగే గుణంతో కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై చిన్న చిన్న గీతలు కూడా స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు.

**ముదురు రంగు మూత్రం :** మూత్రం రంగు మన ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తుంది. లేత గడ్డి రంగులో ఉంటే హైడ్రేషన్‌గా ఉన్నట్లు, ముదురు పసుపు రంగులో ఉంటే శరీరానికి మరిన్ని ద్రవాలు అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

**మలబద్ధకం :** జీర్ణక్రియ సాఫీగా సాగడానికి నీరు చాలా ముఖ్యం. శరీరంలో తగినంత నీరు లేనప్పుడు, వ్యర్థాల నుంచి పేగులు నీటిని పీల్చుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మలం గట్టిపడి మలబద్ధకం ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

**అకస్మాత్తుగా తీపి పదార్థాలు తినాలనిపించడం :** తీపి కోరికలు ఎప్పుడూ ఆకలి వల్లనే కలగవు. కాలేయం శక్తి కోసం గ్లూకోజ్‌ను విడుదల చేయాలంటే నీరు అవసరం. హైడ్రేషన్ తగ్గినప్పుడు ఈ ప్రక్రియ మందగిస్తుందంటున్నారు నిపుణులు. దీంతో మెదడు చక్కెర అవసరమని తప్పుగా అర్థం చేసుకుంటుందని చెబుతున్నారు.

**కండరాల తిమ్మిర్లు, కళ్లు తిరగడం :** సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత నీటిపై ఆధారపడి ఉంటుంది. నీరు లేకపోతే కండరాలు సులభంగా తిమ్మిర్లకు గురవుతాయంటున్నారు నిపుణులు. అలాగే, త్వరగా లేచి నిలబడినప్పుడు కళ్లు తిరిగినట్లు అనిపించవచ్చని వివరిస్తున్నారు.

**ఎంత నీరు తాగాలి:** శరీరానికి ఎంత నీరు అవసరమనేది.. వయస్సు, వాతావరణం, శ్రమను బట్టి మారుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా పెద్దలు రోజుకు 2 నుంచి 3 లీటర్ల ద్రవాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్థిరమైన శక్తి, లేత రంగు మూత్రం, క్రమబద్ధమైన మూత్ర విసర్జన వంటివి మీరు తగినంత హైడ్రేటెడ్‌గా ఉన్నారని చెప్పే స్పష్టమైన సంకేతాలని తెలియజేస్తున్నారు. మామూలుగా మహిళలు రోజుకు సగటున 9 కప్పులు, పురుషులు సగటున 13 కప్పుల నీటిని తాగాలని అధ్యయనం పేర్కొంది.

# ఇన్ఫెక్షన్లు, జబ్బులు రాకుండా ఉండాలంటే..!

చక్కని మట్టివాసన, స్వచ్ఛమైన, చల్లటి గాలులు...మొత్తానికి వర్షాకాలం వచ్చేసింది. దీంతో మండే ఎండలనుంచి భారీ ఊరట లభించింది. కానీ వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ముఖ్యంగా చిన్నపిల్లలు, పెద్దవారి ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఎందుకంటే హాయినిచ్చే చిరుజల్లులే జలుబు, జ్వరం, అలెర్జీలు , ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా మోసుకొస్తాయి. ఆహారం, నీరు కలుషితమయ్యే అవకాశాలూ ఎక్కువే. అందుకే రోగ నిరోధక శక్తిని పెంచే, పోషకాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలి. అవేంటో చూద్దాం రండి.

వర్షాకాలంలో వాతావరణం తేమగా ఉంటుంది. ఫలితంగా వ్యాధికారక క్రిములు చెలరేగే అవకాశం ఉంది. దీంతో రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతంది. తేమ గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా , శిలీంధ్రాల పెరుగుదలను కూడా పెంచుతుంది. ఇది గట్ ఫ్లోరాకు అంతరాయం కలిగిస్తుంది. ఇన్ఫెక్షన్లు చుట్టుముట్టుతాయి. కలుషితమైన ఆహారం, నీరుతో రోగాలు ప్రబలుతాయి. సాధ్యమైనంతవరకు ఈ సీజన్‌లో కాలి చల్లార్చిన నీళ్లను తాగాలి. ఆహారాలను కూడా వేడి వేడిగా తినడం ఉత్తమం. వంట ఇంట్లో సులభంగా లభించే పదార్థాలతో ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు. పసుపు :మన నిత్యం ఆహారంలో పసుపును చేర్చుకోవాలి. ఇందులోని కర్కుమిన్ శక్తి వంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి,అలెర్జీ రాకుండా కాపాడుతుంది. అల్లం: యాంటీ ఇన్ఫ్లమేటరీ ,యాంటీ మైక్రోబయల్ ఏజెంట్ అంది. ఇది జీర్ణక్రియకు సహాయప డుతుంది. వాపును తగ్గిస్తుంది. శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి సహాయ పడుతుంది. వెల్లుల్లి: యాంటీ బయాటిక్, యాంటీవైరల్ లక్షణాల పవర్‌హౌస్ వెల్లుల్లి. రోగనిరోధక వ్యవస్థను బలప రుస్తుంది, జలుబు, దగ్గు, ఇతర ఇన్‌ఫెక్షన్లను నివారిం చడంలో సాయ పడుతుంది. పెరుగు : ప్రోబయోటిక్స్‌తో నిండిన పెరుగు మెరుగైన జీర్ణక్రియకు తోడ్పడుతుంది. ఆరోగ్య కరమైన గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచి జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. కాకరకాయ:కాకర యాంటీ మైక్రోబయల్లక్షణాలు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి.రక్తంలో చక్కెర నిర్వహణలో సహాయపడతాయి అలాగే ఈ సీజన్‌లోలభించే బీర,సొర లాంటి తీగ జాతి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.



తాజా ఆకుకూరలు : తోటకూర, బచ్చలికూర, పాలకూర తదితర ఆకుకూరలనుఎక్కువగా తీసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి,ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

సిట్రస్ పండ్లు: రోగ నిరోధక శక్తిని పెంచే సిట్రస్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. నారింజ, నిమ్మలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. కీలకమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

తులసి: ఆయుర్వేదంలో తులసి ఔషధ గుణాలకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. రోగ నిరోధక శక్తిని పెంచే సామర్థ్యాలతో పాటు , తులసి చికాకు కలిగించే అలెర్జీ లక్షణాలతో పోరాడుతుంది. తాజా తులసి ఆకులను నమలవచ్చు. లేదా టీలో నాలుగు తులసి ఆకులు వేసుకున్నా మంచిదే. ముఖ్యంగా చిన్నపిల్లలకు కొద్దిగా అల్లం, తులసి ఆకులతో మరగించిన నీళ్లకు కొద్దిగా తేనె కలిపి తాగిస్తే మంచిది.

వీటితో పాటు చల్లని వాతావరణానికి దూరంగా ఉండాలి. పిల్లలు, పెద్దవాళ్లు చలినుంచి కాపాడే ఉలెన్ దుస్తులు వాడాలి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

# ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు ఈ ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్నారు"



చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి. ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. దీని వల్ల చాలా ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. భారత్‌లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. భారతీయుల్లో ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉంది. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇటీవల ఓ సదస్సులో తెలిపారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది సాధారణ జీవక్రియ కాలేయ రుగ్మత అని నిపుణులు చెబుతున్నారు, ఇది తరువాత సిర్రోసిస్ మరియు ప్రైమరీ లివర్ క్యాన్సర్‌గా మారుతుంది. చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి.

### కొవ్వు కాలేయం అంటే ఏమిటి?.....

శరీరంలో ప్రోటీన్, లిపిడ్ మరియు బిలిరుబిన్‌లను నియంత్రించడానికి కాలేయం పనిచేస్తుంది. ఆహారంలో ఎక్కువ కొవ్వు మరియు కేలరీలు తీసుకోవడం మరియు తక్కువ శారీరక శ్రమ చేయడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది, దీనిని ఫ్యాటీ లివర్ అంటారు. ఈ సమస్య మద్యపానం చేసేవారిలోనే కాకుండా అధిక బరువు మరియు %దీవీ×% ఉన్న తాగనివారిలో కూడా ఎక్కువగా ఉంటుంది.

### ఫ్యాటీ లివర్ పెరగడానికి కారణాలు....

భారత్, యూరప్ దేశాల్లో జీవనశైలి, ఆహారంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయని, వీటి కారణంగా మధుమేహం, ఊబకాయం వంటి మెటబాలిక్ సిండ్రోమ్స్ పెరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దీని కారణంగా, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు కూడా పెరుగుతున్నాయి. తక్కువ బరువు ఉన్న వ్యక్తులు కూడా ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మరియు ఆల్కహాలిక్ లివర్ డిసీజ్ స్టీటోసిస్ నుండి స్టీటోహెపటైటిస్ సిర్రోసిస్ మరియు హెచ్‌సిసి వరకు ఒకే విధమైన ప్రభావాలను చూపుతాయి. భారతదేశంలో, ఈ వ్యాధి చాలా తక్కువ బరువు ఉన్నవారిలో దాదాపు 20% మందిలో సంభవిస్తుంది, అయితే పాశ్చాత్య దేశాలలో, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి యొక్క చాలా సందర్భాలలో ఊబకాయానికి సంబంధించినవి. మీ ఆహారంలో కొవ్వు మరియు కార్బోహైడ్రేట్‌లను తగ్గించండి., శారీరక శ్రమను పెంచండి., కొవ్వు కాలేయాన్ని తగ్గించడం గురించి మీ డాక్టర్‌తో మాట్లాడండి.

# మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి లేకుంటే మీకు భారీ జరిమానా తప్పదు..



హైదరాబాద్: ప్రభుత్వం ప్రతి ఐదేళ్లలో ప్రజలకు ఏదో ఒక మెలిక పెడుతోంది. ఇప్పుడు తాజాగా సిమ్ కార్డుల పరిమితిపై దృష్టి సారించింది. గతంలో గుర్తింపు కార్డు ఏదో ఒకటి ఉంటే సరిపోయేది. తర్వాత రాను రాను నియమాలు పెంచేశారు. గతంలో రెసిడెన్స్ సర్టిఫికేట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, కేస్ట్ సర్టిఫికేట్ ఇలా ఉంటుండేవి. వాటి తర్వాత రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు అంటూ నియమాలు పెంచేశారు. ఇప్పుడు తాజాగా మీకు ఎన్ని సిమ్ కార్డులు ఉండాలో ఆంక్ష పెడుతున్నారు. అసలు టెలికామ్ చట్టం ఏమి చెబుతోంది? ఒక వ్యక్తి (జమ్మూకశ్మీర్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాలు తప్పించి) ఏ రాష్ట్ర పౌరుడైనా తన పేరిట తొమ్మిది వరకు సిమ్ కార్డులు కలిగి ఉండొచ్చని నియమం ఉంది. కొత్త టెలికామ్ చట్టం 2023 ప్రకారం నిర్ధారించిన దానికన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే బాధ్యుడిని చేస్తారు. మీరు ఆరు లేక తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే మీరు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. మొదటి సారి చేసే అపరాధానికి రూ. 50000 పెనాల్టీ, తర్వాత అదే తప్పు చేస్తే రూ.200000 వరకు పెనాల్టీ పెరుగుతుంది. ప్రస్తుతానికి సిమ్ కార్డులపై పరిమితి ఖచ్చితంగా ఆచరించనప్పటికీ, మోసపూరితంగా సిమ్ కార్డులు తీసుకుంటే మూడేళ్ల జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమాన పడే అవకాశం ఉంది. నిర్ణీత పరిమితికి మించి మీరు సిమ్ కార్డులు కలిగి ఉంటే, లేదా మీ పేరిట వేరే వారు సిమ్ కార్డులు తీసుకున్నా మీరు భాధ్యులు కావొచ్చు. మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులున్నవి ట్రాక్ చేసుకోండి. మీ పేరు మీద వేరే వారు సిమ్ కార్డు తీసుకుని మోసపూరిత వ్యవహారాలకు ఉపయోగిస్తే%ఔ%మీకు ముప్పు రావొచ్చు. అందుకనే మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయన్నది చెక్ చేసుకోండి. అందుకు మీరు 'సంచార్ సాథీ' స్టెప్ అనే పోర్టల్ కు వెళ్లి అప్పుడప్పుడు చెక్ చేసుకోవాలి. సంచార్ సాథీ పోర్టల్ మీ ఆధార్ కార్డుతో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చూపుతుంది. దానిలో మీకు మూడు ఆప్షన్లు కనిపిస్తాయి- అవి: 'నాట్ మై నంబర్', 'నాట్ రిక్వయిర్డ్', 'రిక్వయిర్డ్' అని మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు మీకు కావలసిన ఆప్షన్ పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. తన పేరిట తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులున్న వారు రీ-వెరిఫికేషన్ చేసుకోవలసి ఉంటుంది. మీ మొబైల్ నంబర్ రీ-వెరిఫికేషన్ కోసం ఫ్లాగ్ అయి ఉంటే మీరు మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. ఆ మూడు ఆప్షన్లు: సరెండర్/ ట్రాన్స్ ఫర్/ డిస్ కనెక్షన్. నిర్ధారిత సంఖ్య కన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే మీకు నోటీస్ రావొచ్చు. నోటీసు రాక ముందే మీరు మీ పరిమితిలో ఉంటే మీకు ఎలాంటి పెనాల్టీ పడదు. కానీ నోటీసు వచ్చిందో పెనాల్టీ తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక తస్మాత్ జాగ్రత్త!

# ఐఫోన్ 17ఈ వచ్చేసింది... తక్కువ ధరలో అద్భుత ఫీచర్లు!

**తక్కువ ధరలో ఐఫోన్ 17ఈని లాంచ్ చేసిన యాపిల్**

**ఏ19 చిప్, 48 మెగాపిక్సెల్ కెమెరాతో మెరుగైన పనితీరు**

**రూ.64,900 ప్రారంభ ధరతో 256 జీబీ స్టోరేజ్ లభ్యం**

**ఎం4 చిప్‌తో శక్తివంతమైన కొత్త ఐపాడ్ ఎయిర్ విడుదల**

**మార్చి 11 నుంచి మార్కెట్లో అందుబాటులోకి రానున్న కొత్త గాడ్జెట్లు**



ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ తన వినియోగదారులకు శుభవార్త చెప్పింది. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఐఫోన్ 17 సిరీస్‌లో భాగంగా సరికొత్త, అత్యంత శక్తివంతమైన 'ఐఫోన్ 17ఈ' స్మార్ట్‌ఫోన్‌ను ఆవిష్కరించింది. దీంతో పాటు శక్తివంతమైన ఎం4 చిప్‌తో కూడిన కొత్త ఐపాడ్ ఎయిర్‌ను కూడా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఐఫోన్ 17ఈ మోడల్ అత్యాధునిక ఏ19 చిప్‌తో పనిచేస్తుందని, ఇది మునుపటి కంటే వేగవంతమైన పనితీరును అందిస్తుందని యాపిల్ వెల్లడించింది.

### ఐఫోన్ 17ఈ విశేషాలు

ఐఫోన్ 17ఈలో యాపిల్ స్వయంగా రూపొందించిన లేటెస్ట్ జనరేషన్ సెల్యులార్ మోడెమ్ 'సీ1ఎక్స్'ను అమర్చారు. ఐఫోన్ 16ఈలోని సీ1 మోడెమ్‌తో పోలిస్తే ఇది రెండు రెట్లు వేగంగా పనిచేస్తుంది. ఇక కెమెరా విషయానికి వస్తే, ఇందులో 48 మెగాపిక్సెల్ ఫ్యూజన్ కెమెరాను ఏర్పాటు చేశారు. ఇది అద్భుతమైన ఫొటోలతో పాటు, నెక్స్ట్ జనరేషన్ పోర్ట్రెయిట్స్, 4కే డాల్బీ విజన్ వీడియోలను రికార్డ్ చేయగలదు. ఇందులో ఆప్టికల్ క్వాలిటీ 2ఎక్స్ టెలిఫోటో సదుపాయం ఉండటం వల్ల ఒకే ఫోన్‌లో రెండు కెమెరాలు ఉన్న అనుభూతిని ఇస్తుంది. ఈ ఫోన్ 6.1 అంగుళాల సూపర్ రెటినా ఎక్స్‌డీఆర్ డిస్‌ప్లేను కలిగి ఉంది. దీనికి 'సిరామిక్ షీల్డ్ 2' రక్షణ కల్పించారు. ఇది గత తరం ఫోన్ల కంటే మూడు రెట్లు అధికంగా గీతలు పడకుండా కాపాడుతుంది. బ్లాక్, వైట్, మరియు సరికొత్త సాఫ్ట్ పింక్ రంగుల్లో లభించే ఈ ఫోన్ ప్రీమియం మ్యాట్ ఫినిష్‌తో వస్తుంది.

### ధర మరియు స్టోరేజ్

ఐఫోన్ 17ఈ ప్రారంభ ధర రూ.64,900గా నిర్ణయించారు. విశేషమేమిటంటే, గతంలో ఇదే ధరకు లభించే ఎంట్రీ లెవల్ స్టోరేజీని ఈసారి రెట్టింపు చేశారు. అంటే రూ.64,900 ధరకు 256 జీబీ స్టోరేజ్ లభిస్తుంది. ఇది ఐఫోన్ 12తో పోలిస్తే 4 రెట్లు ఎక్కువ స్టోరేజ్ కావడం గమనార్హం. దీనివల్ల యూజర్లు ఎక్కువ ఫొటోలు, వీడియోలు, గేమ్స్ స్టోర్ చేసుకోవచ్చు. ఐఓఎస్ 26 పవర్ మేనేజ్‌మెంట్‌తో బ్యాటరీ రోజంతా వస్తుందని కంపెనీ తెలిపింది. యాపిల్ వైస్ ప్రెసిడెంట్ (ప్రొడక్ట్ మార్కెటింగ్) కైయాన్ డ్రాన్స్ మాట్లాడుతూ.. "వినియోగదారులు కోరుకునే పనితీరు, ఫీచర్లను తక్కువ ధరలో ఐఫోన్ 17ఈ అందిస్తుంది. భవిష్యత్తులోనూ వేగంగా, సురక్షితంగా పనిచేసేలా దీనిని తీర్చిదిద్దాం" అని పేర్కొన్నారు.

### కొత్త ఐపాడ్ ఎయిర్

యాపిల్ ఇదే వేదికపై ఎం4 చిప్‌తో కూడిన కొత్త ఐపాడ్ ఎయిర్‌ను కూడా పరిచయం చేసింది. ఇది ఎం3 చిప్ ఉన్న ఐపాడ్ ఎయిర్ కంటే 30 శాతం వేగంగా, ఎం1 చిప్ ఉన్న మోడల్ కంటే 2.3 రెట్లు వేగంగా పనిచేస్తుంది. వీడియో ఎడిటింగ్, గేమింగ్ వంటి పనులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుంది. ఇందులో వైఫై-7 సపోర్ట్, ఎన్1, సి1ఎక్స్ చిప్స్ ఉండటం వల్ల కనెక్టివిటీ చాలా వేగంగా ఉంటుంది. 11 అంగుళాల ఐపాడ్ ఎయిర్ ధర రూ.64,900 కాగా, 13 అంగుళాల మోడల్ ధర రూ.84,900గా ఉంది. విద్యార్థుల కోసం వీటిని మరింత తక్కువ ధరకు (రూ.59,900 మరియు రూ.79,900) అందిస్తున్నారు.

### లభ్యత

ఐఫోన్ 17ఈ మరియు కొత్త ఐపాడ్ ఎయిర్‌ల ప్రీ-ఆర్డర్లు మార్చి 4 నుంచి ప్రారంభమవుతాయి. మార్చి 11 నుంచి ఇవి నేరుగా కొనుగోలుకు అందుబాటులో ఉంటాయని యాపిల్ ప్రకటించింది.

# ఇరాన్ అమెజాన్ డేటా సెంటర్లను టార్గెట్ చేసిందా?

**ఇరాన్ దాడుల నేపథ్యంలో అమెజాన్ డేటా సెంటర్లలో సమస్యలు**

**యూఏఈ, బహ్రెయిన్‌లోని క్లౌడ్ యూనిట్లలో నిలిచిన సేవలు**

**ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందన్న అంతర్జాతీయ మీడియా**

**ఈ ఘటనలపై అధికారికంగా ధ్రువీకరించని అమెజాన్**




పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రముఖ టెక్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన డేటా సెంటర్లలో కనెక్టివిటీ సమస్యలు తలెత్తాయి. యూఏఈ, బహ్రెయిన్‌లలోని అమెజాన్ క్లౌడ్ యూనిట్ డేటా సెంటర్లలో సేవలకు అంతరాయం కలగడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇరాన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడంతో, ఈ సెంటర్లను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని ఉండొచ్చని బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే, తొలుత యూఏఈలోని అమెజాన్ డేటా సెంటర్‌పై ఓ అనుమానాస్పద వస్తువు పడటంతో మంటలు చెలరేగాయి. వాటిని అదుపులోకి తెచ్చినప్పటికీ, విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో క్లౌడ్ సేవలు స్తంభించాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, వినియోగదారులు ప్రత్యామ్నాయ జోన్లను వాడుకోవాలని అమెజాన్ సూచించింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే బహ్రెయిన్‌లోని అమెజాన్ సెంటర్‌లోనూ ఇలాంటి సమస్యలే పునరావృతమయ్యాయి. అయితే, ఈ అంతరాయాలకు గల కారణాలను అమెజాన్ అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ, ఈ రెండు ఘటనల వెనుక ఇరాన్ డ్రోన్ దాడులే కారణమని పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఇటీవల ఇరాన్‌పై దాడుల కోసం అమెరికా సైన్యం, అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో కలిసి పనిచేస్తున్న ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐని ఉపయోగించిందని వార్తలు వచ్చాయి. దీనికి ప్రతీకారంగానే ఇరాన్.. అమెజాన్ డేటా సెంటర్లను లక్ష్యంగా చేసుకుని ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సౌదీ ఆరాంకోపై ఇరాన్ డ్రోన్ ఎటాక్

**చమురు శుద్ధి కర్మాగారం మూసివేత**

**ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా**

**సౌదీ ఆరాంకోకు చెందిన చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్ ఎటాక్**



అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ పశ్చిమాసియా అంతటా దాడులు ప్రారంభించింది. ఈ క్రమంలో సోమవారం సౌదీ ఆరాంకోకు చెందిన కీలక ఆయిల్ రిఫైనరీపై కూడా దాడి చేసింది. దీనితో ఆరాంకో తన 'రాస్ తనూరా రిఫైనరీ'ని మూసివేసినట్లు ప్రకటించింది. సౌదీ అరేబియాలోని గల్ఫ్ తీరంలో ఉన్న రాస్ తనూరా కాంప్లెక్స్ రోజుకు 5,50,000 బ్యారెల్స్ సామర్థ్యంతో పశ్చిమాసియాలోనే అతిపెద్ద రిఫైనరీల్లో ఒకటిగా ఉంది. ఇది సౌదీ ముడిచమురు ఎగుమతులకు అత్యంత కీలకమైన టెర్మినల్‌గా కూడా పనిచేస్తోంది. అందుకే దీనిని ముందు జాగ్రత్త చర్యగా మూసివేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని పేర్కొన్నాయి. అయితే ఇరాన్ చేసిన ఈ డ్రోన్ దాడి గల్ఫ్ ప్రాంతంలో జరిగిన వరుస దాడులలో భాగంగానే జరిగిందని తెలుస్తోంది. ఇప్పటికే ఇరాన్ అబుదాబి, దుబాయ్, దోహా, మనామా సహా ఒమన్‌లోని నౌకాశ్రయం దుక్మ్ (ఐబనఎ)పై కూడా దాడి చేసింది. దీనితో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్‌లోని ప్రధాన షిప్పింగ్ హబ్‌లు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా సోమవారం బ్రెండ్ క్రూట్ ఫ్యూచర్స్ ధరలు సుమారు 10 శాతం మేర పెరిగాయి.

**రిఫైనరీ చెలరేగిన మంటలు**

సౌదీ అరాంకోకు చెందిన రాస్ తనూరా రిఫైనింగ్ కేంద్రంపై డ్రోన్ దాడి జరిగిన తరువాత, అనంతరం రాస్ తనూరా రిఫైనింగ్ కేంద్రంలో చిన్నపాటి అగ్నిప్రమాదం జరిగిందని, అయితే ప్రస్తుతం అది నియంత్రణలో ఉందని జెరూసలెం పోస్ట్ పేర్కొంది. వాస్తవానికి అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే సౌదీ అరేబియా ఇంధన కేంద్రాలపై గతంలోనూ పలుమార్లు దాడులు జరిగాయి. ముఖ్యంగా 2019 సెప్టెంబర్‌లో అబ్కైక్, ఖురైస్ ప్లాంట్స్‌పై జరిగిన డ్రోన్, క్షిపణి దాడుల వల్ల సౌదీ ముడి చమురు ఉత్పత్తి సగానికిపైగా నిలిచిపోయింది. ఇది అప్పట్లో ప్రపంచమార్కెట్లను కుదిపేసిన విషయం తెలిసిందే.

**ఇరాన్ భీకర ప్రతీకార దాడులు**

మరోవైపు బహ్రెయిన్‌లోని సల్మాన్ పోర్టుపై కూడా క్షిపణులతో దాడి చేసినట్లు ఇరాన్ ప్రెస్ టీవీ వెల్లడించింది. ఇరాన్‌పై దాడి చేసేందుకు అవసరమైన అమెరికా లాజిస్టిక్సల్ పరికరాలను రవాణా చేసేందుకు ఈ పోర్టును ఉపయోగిస్తుండడమే ఇందుకు కారణమని పేర్కొంది. ఇక సోమవారం ఉదయం కువైట్‌లో కూలిపోయిన అమెరికా ఎఫ్-15 యుద్ధ విమాన పైలట్‌కుసంబంధించినదిగా చెబుతున్న ఫొటోనూ కూడా ఇరాన్ ప్రభుత్వ మీడియా టెలిగ్రామ్‌లో విడుదల చేసింది. అలాగే అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై ఇరాన్ దాడులకు సంబంధించిన దృశ్యాలను కూడా పోస్టు చేసింది. 'కువైట్‌లో యుద్ధ విమానం కూలిపోయిన తరువాత అమెరికన్ పైలెట్' అనే క్యాప్షన్‌తో ప్రెస్ టీవీ టెలిగ్రామ్‌లో ఓ పోస్టు పెట్టింది. మరోవైపు ఇరాన్ ప్రతీకార దాడుల తీవ్రత చూసి గల్ఫ్ దేశాల అధికారులు దిగ్భ్రాంతికి గురైనట్లు ఓ ప్రముఖ పత్రికా విలేకరి అమీచాయ్ స్టెయిన్ పేర్కొన్నారు. "గల్ఫ్ దేశాల ఉన్నతాధికారులతో నేను మాట్లాడాను. ఇరాన్ దాడుల తీవ్రతను చూసి వారు పూర్తిగా షాక్‌కు గురయ్యారు. ఖమేనీని అంతం చేసిన తరువాత వారు స్పందిస్తారని మాకు తెలుసు. కానీ వారు కేవలం సైనిక స్థావరాలనే కాకుండా, పౌరుల నివాస ప్రాంతాలను కూడా లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇది పూర్తిగా పిచ్చి చర్య. వారు అర్థపర్థం లేని పనులు చేస్తున్నారు" అని ఒ క అధికారి తనతో అన్నట్లు అమీచాయ్ స్టెయిన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఇరాన్ దాడులు ఊహకు మించి జరుగుతున్నాయ్" అని మరో ఉన్నతాధికారి వ్యాఖ్యానించారని చెప్పారు. అమెరికా, ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ/ రోరింగ్ లయన్' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై భారీ సైనిక దాడి చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఆ ఉమ్మడి సైన్యాలు ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరాలు, అణు స్థావరాలు, క్షిపణి కేంద్రాలు, నాయకుల కార్యాలయాలపై భారీ స్థాయిలో వైమానిక, క్షిపణి దాడులు చేశాయి. ఈ క్రమంలో అవి చేసిన లక్షిత దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ హతమయ్యారు. దీనితో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. పశ్చిమాసియాలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. దీనితో ఈ ప్రాంతీయ ఘర్షణ మరింత విస్తరించే ప్రమాదం ఉందని ప్రపంచ దేశాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అంతర్జాతీయ సంస్థలు శాంతిని కోరుతున్నప్పటికీ, యుద్ధం మాత్రం మరింత భీకరంగా మారుతుండడం గమనార్హం.

# మరో 16 హైస్పీడ్ బుల్లెట్ రైళ్ల తయారీకి గ్రీన్ సిగ్నల్!

**సౌత్ ఇండియాలో రాబోయే రూట్లు ఇవే**



భారతదేశ రవాణా రంగంలో ఒక విప్లవాత్మక మార్పు రాబోతోంది. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ కోసం మరో 16 స్వదేశీ బుల్లెట్ రైళ్లను సేకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన విషయం ఏమిటంటే.. ఈ రైళ్లను మన దేశంలోనే, మన ఇంజనీర్ల పర్యవేక్షణలో తయారు చేయడం. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఈఎంఎల్ ఈ రైళ్ల తయారీ బాధ్యతను దక్కించుకుంది. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి ఒక గొప్ప నిదర్శనం. వేగంలో కొత్త రికార్డులు - ఫీచర్లు ఇవే! ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ స్వదేశీ బుల్లెట్ రైళ్లు గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలవు. బెంగళూరులోని రైల్ కోచ్ కాంప్లెక్స్‌లో వీటిని తయారు చేస్తున్నారు. ఈ రైళ్లు పూర్తి ఎయిర్ కండిషన్డ్ చైర్ కార్ కాన్ఫిగరేషన్‌తో అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతున్న ఈ రైళ్లు 2026 చివరి నాటికి డెలివరీ అయ్యే అవకాశం ఉంది. ప్రతి కోచ్ ధర సుమారు రూ. 27.86 కోట్లుగా నిర్ణయించారు. కేవలం వేగమే కాకుండా, ప్రయాణీకుల భద్రత , సౌకర్యాల విషయంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను పాటిస్తున్నారు. జపాన్ సహకారం.. పురోగతి.. ముంబై-అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్న ఈ 508 కిలోమీటర్ల కారిడార్ జపాన్ సహకారంతో రూపుదిద్దుకుంటోంది. స్వదేశీ రైళ్లతో పాటు, జపాన్ నుండి వచ్చే రెండు అత్యాధునిక జు-5 వేరియంట్ షింకన్సెన్ రైళ్లు కూడా 2029-30 నాటికి భారత్ చేరుకుంటాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి 12 స్టేషన్లలో ఎనిమిది స్టేషన్ల పునాది పనులు పూర్తయ్యాయి. జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ ఈ ప్రాజెక్టు కోసం భారీగా రుణ సహాయం అందిస్తోంది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు. విమానం కంటే తక్కువ ఖర్చుతో ప్రయాణం సాధారణంగా బుల్లెట్ ట్రైన్ అంటే సామాన్యులకు అందుబాటులో ఉండదేమో అని చాలా మంది భయపడుతుంటారు. అయితే రైల్వే శాఖ ఒక తీపి కబురు అందించింది. బుల్లెట్ రైలు ప్రయాణ ఛార్జీలు విమాన టికెట్ ధరల కంటే తక్కువగా ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. దీనివల్ల మధ్యతరగతి ప్రజలకు వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుంది. విమాన ప్రయాణంలో గడిపే చెక్-ఇన్ సమయం, ఎయిర్‌పోర్టుకు వెళ్లే సమయం వంటివన్నీ పరిగణనలోకి తీసుకుంటే, బుల్లెట్ రైలు ప్రయాణం సమయం , డబ్బు రెండింటినీ ఆదా చేస్తుంది. దక్షిణాది నగరాలకూ బుల్లెట్ వేగం: కొత్త ప్రతిపాదనలు ఒక ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌కే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా మరో ఏడు కొత్త బుల్లెట్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు బడ్జెట్ 2026-27లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌తో పాటు దక్షిణ భారత దేశంలోని ప్రధాన నగరాలను అనుసంధానించేలా మరికొన్ని బుల్లెట్ రైలు మార్గాలను ప్రభుత్వం ప్రతిపాదించింది. ముఖ్యంగా హైదరాబాద్ - బెంగళూరు, చెన్నై - బెంగళూరు - మైసూర్ , హైదరాబాద్ - విజయవాడ - చెన్నై కారిడార్లపై నేషనల్ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ నుండి బెంగళూరుకు బస్సు లేదా రైలులో వెళ్లాలంటే 9 నుండి 10 గంటల సమయం పడుతోంది, కానీ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ ప్రయాణం కేవలం 3 గంటల్లోనే పూర్తవుతుంది. 2026-27 బడ్జెట్‌లో ప్రకటించిన ఏడు కొత్త కారిడార్లలో ఈ దక్షిణాది రూట్లు కూడా ఉండటం విశేషం. మొత్తానికి రాబోయే ఐదేళ్లలో భారత్ పట్టాలపై బుల్లెట్ రైళ్లు పరుగులు తీయడం మనం చూడబోతున్నాం. ఇది కేవలం ప్రయాణ వేగాన్ని పెంచడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా కొత్త ఊపిరి పోస్తుందని నిపుణులు భావిస్తున్నారు.



# చైనాలో ఉన్న ఓ బ్యాంకు ఇరాన్ యుద్ధానికి ఎలా కారణమైందంటే..?

**కున్లాన్ బ్యాంక్ ద్వారా జరుగుతున్న ఇరాన్ చమురు వ్యాపారం**

**డాలర్ ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి చైనా సాయం**

**ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు.. యువాన్ లలో చెల్లింపులు**

**మలేసియా నుంచి చమురు కొనుగోలు చేసినట్లు తప్పుదోవ పట్టిస్తున్న డ్రాగన్ కంట్రీ**




పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ చైనా ప్రదర్శిస్తున్న వ్యూహాత్మక మౌనం వెనుక ఒక బలమైన ఆర్థిక కారణం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే బీజింగ్‌లోని 'బ్యాంక్ ఆఫ్ కున్లన్'. చైనా ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'చైనా నేషనల్ పెట్రోలియం కార్పొరేషన్' (సీఎన్‌పీసీ) కింద ఇది పనిచేస్తుంది. ఇరాన్‌పై అమెరికా దాడులు చేసినప్పటికీ చైనా పెద్దగా స్పందించకపోవడానికి కారణం ఈ బ్యాంకింగ్ వ్యవస్థేనని వార్తా కథనాలు పేర్కొంటున్నాయి.

### ఇరాన్‌కు ఆర్థిక ఊపిరి

దశాబ్ద కాలంగా ఇరాన్ చమురు వ్యాపారానికి ఈ బ్యాంక్ ప్రధాన మార్గంగా ఉంది. అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా, ఇరాన్ తన చమురును చైనాకు విక్రయించి నిధులు పొందేలా ఈ బ్యాంక్ సహకరిస్తోంది. ఇలా కొనుగోలు చేసిన చమురును మలేసియా నుంచి కొన్నట్లు చూపిస్తూ చైనా తమ దేశంలోకి రవాణా చేస్తోంది. ఈ వ్యవహారం మొత్తం డాలర్లలో కాకుండా చైనా యువాన్లలో జరగడం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు చిక్కే అవకాశం లేదు. తద్వారా ఇరాన్ డాలర్ ఆంక్షలను తప్పించుకుంటుండగా, ఇటు చైనా చౌకగా చమురును దక్కించుకుంటోంది. దీంతోపాటు అమెరికా ఆంక్షల నుంచి ఇరాన్ ను కాపాడటం ద్వారా ఆ ప్రాంతంలో అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించాలని చైనా భావిస్తోంది.

### అమెరికా హెచ్చరికలు..

ఇరాన్‌కు ఆర్థికంగా సహకరిస్తున్నందుకు ఇప్పటికే అమెరికా ఈ బ్యాంక్‌పై ఆంక్షలు విధించింది. అయినప్పటికీ, ఇది రహస్యంగా ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కు నిధులు మళ్లించడానికి సహకరిస్తోందని అమెరికా నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.




## 'పోలీస్ కంప్లైంట్' నుంచి మెలోడియస్ సాంగ్ విడుదల

సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ మరియు వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి "ప్రేమ ఓ ప్రేమ" అనే బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్‌ను సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు.

యూత్‌ను ఆకట్టుకునే 'ప్రేమ ఓ ప్రేమ'

వరలక్ష్మి శరత్ కుమార్ -- నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన ఈ ప్రేమ గీతం అన్విక ఆడియోస్ ద్వారా విడుదలైంది. ఈ పాటకు సుధాకర్ మారియో అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్ హిట్ సాంగ్స్‌లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని" ధీమా వ్యక్తం చేశారు.

52 మంది సీనియర్ నటులతో భారీ యాక్షన్ థ్రిల్లర్

అవుట్ అండ్ అవుట్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సుమారు 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. ముఖ్యంగా వరలక్ష్మి శరత్ కుమార్, నవీన్ చంద్ర, రాగిణి ద్వివేదిల పాత్రలు వారి గత చిత్రాలకు భిన్నంగా, పవర్‌ఫుల్‌గా ఉంటాయని చిత్ర బృందం తెలిపింది. ఎస్.ఎన్. హరీష్ సినిమాటోగ్రఫీ, డ్రాగన్ ప్రకాష్--రవితేజ అందించిన ఫైట్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

త్వరలోనే ప్రేక్షకుల ముందుకు..

యాక్షన్, కామెడీ, రొమాన్స్ మరియు హారర్ అంశాల కలయికతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.

నటీనటులు: వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, పృథ్వి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ తదితరులు.




## ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్ధవంతంగా ఉంటుంది

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో వరలక్ష్మి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి విచ్చేసిన స్వప్న దత్ గారికి నందిని గారికి సిమ్రన్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. బాలయ్య గారికి నాని గారికి, అడివి శేష్ గారికి, ష్ సమంత గారికి, నయనతార గారికి, గోపి గారికి, బన్నీ వాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాలో పనిచేసిన టెక్నీషియన్స్, నటీనటులకు పేరుపేరునా కృతజ్ఞతలు. తమన్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మా నటీనటులు లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది .ప్రకాష్ రాజ్ గారు, ప్రియమణి గారు నా విజన్ ని మరో స్థాయికి తీసుకువెళ్లారు. తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్థవంతంగా ఉంటుంది. మా సినిమాకి వెన్నుముకగా నిలిచిన ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. పూజ చాలా కంట్రోల్ గా చేసింది. ఈ సినిమాతో మా నాన్నగారి ని గర్వపడేలా చేస్తానని నమ్ముతున్నాను. రాధిక గారి సపోర్ట్ ని మర్చిపోలేను. ఫ్యామిలీ అందరికీ థాంక్యు. మా ఆయన నిక్ సపోర్ట్ తోనే ఈ జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆయన ప్రతి అడుగులో ఎంతగానో ప్రోత్సహించారు. హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ నిక్. ఈ సందర్భంగా ప్రవీణ్ కి థాంక్యూ చెప్పాలి. తన కారణంగా డైరెక్షన్ స్టార్ట్ చేశాను. స్త్రీలని గౌరవించడం మనందరి కర్తవ్యం. అలాంటి మంచి సందేశం ఉన్న సినిమా ఇది. సోషల్ మెసేజ్ తో పాటు ఎంగేజింగ్ గా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా నాకు చాలా గొప్ప ప్రేమ అభిమానాన్ని ఇచ్చారు.



## హృతిక్ వల్లే సినిమా వెనక్కి వెళ్లిందా?

'హృతిక్ రోషన్'కి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును తీసుకువచ్చిన చిత్రాలలో క్రిష్ సిరీస్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సిరీస్ నుండి మొత్తం మూడు సినిమాలు వచ్చాయి. అందులో మొదటి రెండు అద్భుతమైన విజయాలను అందుకున్నాయి. మూడవ సినిమా భారీ విజయాన్ని అందుకోకపోయినా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. క్రిష్ 3 విడుదల అయిన తర్వాత నుండే హృతిక్ 'క్రిష్ 4'పై చాలా కాన్సన్ట్రేషన్ పెట్టాడు అని, త్వరలోనే ఈ సినిమాను స్టార్ట్ చేస్తాడు అని అనేక సార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ సినిమాను మాత్రం మొదలు పెట్టలేదు. ఎట్టకేలకు కొన్ని రోజుల క్రితం ఈ సినిమా స్టార్ట్ కాబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దానితో ఈసారైనా ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చాలామంది అనుకున్నారు. కానీ ప్రస్తుతానికి ఈ సినిమా పనులను పక్కనపెట్టి ఓ సౌత్ ప్రొడక్షన్ హౌస్లో సినిమా చేయడానికి ఈ నటుడు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ బ్యానర్లో ఓ సినిమాకు ఈ హీరో కమిట్ అయినట్లు, క్రిష్ 4 సినిమాకు సంబంధించిన కథ ఇంకా ఫైనల్ కాలేదు అని, దానితో సౌత్ బ్యానర్లో ఓ సినిమా చేసి ఆ తర్వాత క్రిష్ 4ను స్టార్ట్ చేసే ఆలోచనలో హృతిక్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి ఈ బాలీవుడ్ నటుడు నెక్స్ట్ ఏ మూవీతో ప్రేక్షకులను పలకరిస్తారో చూడాలి. హృతిక్ కొంతకాలం క్రితమే వార్ 2 అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా నటించాడు. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది.



## ఆ చెత్త వార్తల వెనుక పెద్ద కుట్రే ఉంది

సినిమా ఇండస్ట్రీలో దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న నటి అదితి రావు హైదరీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద జరుగుతున్న దాడిపై వినూత్నంగా స్పందించారు. కేవలం నటన మీద మాత్రమే దృష్టి పెట్టే అదితి, ఈసారి పరిశ్రమలోని టాక్సిక్ కల్చర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీల గురించి వచ్చే వార్తల్లో చాలా వరకు డబ్బులు ఇచ్చి చేయించే దుష్ప్రచారం చేయాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో కావాలని ఒక ఎజెండాతో తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అవి చూసినప్పుడు తనకు చాలా ఆశ్చర్యంగా ఉంటుందని ఆమె చెప్పారు. "నా గురించి కూడా కొన్నిసార్లు చెత్త వార్తలు వస్తుంటాయి. కానీ వాటి వెనుక ఏదో ఒక ఉద్దేశం ఉంటుందని నాకు తెలుసు, అందుకే వాటిని లైట్ తీసుకుంటాను. నన్ను తొక్కేయాలని చూసినా పట్టించుకోలేదు" అని ఆమె పేర్కొన్నారు. ఒకప్పుడు హీరో హీరోయిన్లు అంటే ప్రేక్షకులకు ఒక రకమైన ఆసక్తి, రహస్యం ఉండేవి. కానీ ఇప్పుడు డిజిటల్ విప్లవం వల్ల నటుల గురించి ప్రతి చిన్న విషయం బయట ఉండటంతో వారి చుట్టూ ఉండే ఆ మిస్టరీ మాయమైపోయిందని అదితి అభిప్రాయపడ్డారు. అతిగా సమాచారం అందుబాటులో ఉండటం కూడా ఒక భారం లాంటిదేనని ఆమె అన్నారు. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఎలా ఉండాలో అదితి తన తల్లి దగ్గర నేర్చుకున్నట్లు తెలిపింది "ఎవరైనా మన గురించి చెడుగా మాట్లాడుతున్నారంటే, ఆ సమస్య వారి వ్యక్తిత్వంలోనే ఉంది అని నా తల్లి ఎప్పుడూ చెబుతుంటారు. ఆ ఆలోచనే నన్ను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుంది" అని అదితి తన మనసులోని మాటను పంచుకున్నారు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.